**విలేఖరులు కావలెను**

తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



# TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


పంచాంగం - 08 డిసెంబర్ 2025 - సోమవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - హేమంత ఋతువు
మార్గశిర మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:38
సూర్యాస్తమయం - సా. 5:37
తిథి - చవితి సా. 4:10 వరకు
తరువాత పంచమి
సంస్కృత వారం - ఇందు వాసరః
నక్షత్రం - పుష్యమి రా. 2:52ం వరకు
తరువాత ఆశ్లేష
యోగం - బ్రహ్మ సా. 4:58 వరకు
కరణం - భాలవ సా. 4:10 వరకు, భాలవ సా. 4:10 వరకు
వర్జ్యం - ఉ. 11:44 నుండి మ. 1:15 వరకు
దుర్ముహూర్తం - మ. 12:30 నుండి మ. 1:13 వరకు, మ. 2:41 నుండి మ. 3:25 వరకు
రాహుకాలం - ఉ. 8:00 నుండి ఉ. 9:23 వరకు
యమగండం - ఉ. 10:45 నుండి మ. 12:08 వరకు
గుళికాకాలం - మ. 1:30 నుండి మ. 2:52 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 5:02 నుండి తె. 5:50 వరకు
అమృత ఘడియలు - రా. 8:48 నుండి రా. 10:19 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:46 నుండి మ. 12:30 వరకు


సంపుటి: 3 సంచిక: 74 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సోమవారం, డిసెంబర్ 08 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


# రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం



ఇప్పటివరకు ఒక లెక్క..తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరోలెక్క

ప్రజాపాలనకు రెండేండ్లు

ప్రజలకు శుభాకాంక్షలు

ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు

: సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,**
తెలంగాణను భారతదేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మూల సిద్ధాంతాలుగా ముందుకెళ్తున్నట్టు స్పష్టం చేశారు. జాతి కోసం, జనహితం కోసం గొప్ప కలలు కనాలంటే ధైర్యముండాలనీ, గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సరిగ్గా రెండేండ్ల క్రితం తనకు మిగతా 2లో...

## త్వరలోనే విశాఖలో
# ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు

బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ

నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు

**అమరావతి/డిసెంబర్, 7,**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అపోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు.విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు మిగతా 2లో...





## శాసనసభలో
# తీవ్రమైన లోపాలు

స్పీకర్‌కు హరీశ్ రావు ఘాటు లేఖ...

ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై ఫైర్

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావు ఘాటు లేఖ రాశారు. గడిచిన రెండేళ్లుగా శాసనసభలో తీవ్రమైన లోపాలు జరుగుతున్నాయని,మిగతా 2లో...

# మెస్సీతో రేవంత్ రెడ్డి టీం ఫుట్‌బాల్ మ్యాచ్...

డిసెంబర్ 13న లియోనెల్ మెస్సీ మ్యాచ్ ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష


వివరాలు 2లో


వివరాలు 2లో

# రూ.610 కోట్ల రిఫండ్ లు

ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం

ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో

విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు

రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు

క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు

# మార్కెట్ యార్డులు బలోపేతం

ఏఎంసీ చైర్మన్ల నిర్ణయం

సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా హరిబాబు ఎన్నిక



**అమరావతి/డిసెంబర్, 7,**
రాష్ట్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డుల వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి సంయుక్త కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఏఎంసీ చైర్మన్లు ఏకగ్రీవంగా నిర్ణయించారు. మిగతా 2లో...


# నాగరికతకు ఆత్మ భగవద్గీత

ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం


బృహత్ గీతోత్సవంలో భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్

శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు



**ఉడుపిడిసెంబర్, 7,**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారుమిగతా 2లో...





## ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి
# కొండంత బలం

డాలస్ ప్రవాసాంధ్రుల భేటీలో లోకేశ్

ఆంధ్రులు గర్వపడేలా అభివృద్ధి

ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం

మీరు ఎన్ఆర్ఐలు కాదు.. ఎంఆర్ఐలు

అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీవైపే

అమరావతి, **డిసెంబర్, 7**
ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరమని మంత్రి లోకేశ్ అన్నారు. 'గుజరాత్, ఒడిసాలో ఒకే ప్రభుత్వం ఉండడం వల్ల అభివృద్ధి జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు కాదు.. పది కాదు.. పదిహేనేళ్లు టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి అధికారంలో ఉండడం ఖాయం. ఆంధ్రులు గర్వపడే విధంగా అభివృద్ధిలో ముందుకెళ్తాం. విడాకులు ఉండవు.. మిస్‌ఫైర్‌లు ఉండవు.. క్రాస్ ఫైర్‌లు ఉండవు' అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు.మిగతా 2లో...



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం



# నాగరికతకు ఆత్మ భగవద్గీత

(మొదటి పేజీ తరువాయి)

. బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది" అని తెలిపారు.శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.

# త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్ లు

(మొదటి పేజీ తరువాయి)

కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది.ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. "విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం" అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

# శాసనసభలో తీవ్రమైన లోపాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇది శాసనసభ రాజ్యాంగబద్ధమైన విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు. స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ లేఖను విడుదల చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయడంలో జరుగుతున్న తీవ్ర జాప్యంపై హరీశ్ రావు తన లేఖలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 10 మంది ఎమ్మెల్యేలపై తాము పిటిషన్లు దాఖలు చేసినా, వాటిపై నిర్ణయం తీసుకోకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 191(2)ను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు చేసిన తీవ్ర హెచ్చరికలను కూడా ఆయన గుర్తుచేశారు. "ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్" అన్న చందంగా ఎమ్మెల్యేల పదవీకాలం ముగిశాక తీర్పు ఇస్తే ప్రయోజనం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిన విషయాన్ని ప్రస్తావించారు.గడిచిన రెండేళ్లుగా సభా కమిటీలను ఏర్పాటు చేయకపోవడం, డిప్యూటీ స్పీకర్ నియామకం చేపట్టకపోవడం వల్ల ప్రివిలేజ్ కమిటీ వంటివి పనిచేయడం లేదని హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ పనిదినాలు గణనీయంగా తగ్గిపోయాయని, ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులకు సరైన అవకాశం ఇవ్వడం లేదని, అన్‌స్టార్డ్ ప్రశ్నలకు సకాలంలో సమాధానాలు రావడం లేదని పేర్కొన్నారు.ఈ లోపాలను సరిదిద్దేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ హరీశ్ రావు సూచనలు చేశారు. ఏడాదికి కనీసం 30 రోజులు సభను నిర్వహించాలని, సభా కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని, డిప్యూటీ స్పీకర్ ఎన్నికను పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ లేఖ ప్రతిని శాసనసభా వ్యవహారాల మంత్రికి కూడా పంపిన హరీశ్ రావు, సభ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# మార్కెట్ యార్డులు బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం మంగళగిరిలోని ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఏఎంసీ చైర్మన్ల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తొలుత దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ల సంఘం రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నంద్యా ల యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఉపాధ్యక్షులుగా కె.సుజాత రామచంద్రరాజు(భీమవరం), వై.రమాదేవి(కనిగిరి), కోగంటి బాబు(కంచికచర్ల), జి.మునిరాజు(కుప్పం), ఎం.మంగతల్లి(పాడేరు), ప్రధాన కార్యదర్శులుగా జి. అమరనాథ్ యాదవ్(పులివెందుల), కె. ప్రవీణ్‌కుమార్ (ఉయ్యూరు), కోశాధికారిగా జి.వెంకట రమణ(నర్సీపట్నం), పలువురు అధికార ప్రతినిధులను, జిల్లా కోఆర్డినేటర్లను ఎన్నుకున్నారు. మార్కెట్ కమిటీల అభివృద్ధిపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. జగన్ పాలనలో తెచ్చిన విధానాన్ని రద్దు చేసి, గతంలో మాదిరిగా యార్డు చైర్మన్లకు చెక్‌పవర్ కల్పించాలని, యార్డులను ఏ,బీ,సీ,డీ గ్రేడ్‌లుగా వర్గీకరించినట్లే.. చైర్మన్లను కూడా గ్రేడ్‌ల వారీగా తగిన సౌకర్యాలు, ఆర్థిక భరోసా, స్వయంప్రతిపత్తి కల్పించాలని.. పలు తీర్మానాలు చేశారు. సీఎం చంద్రబాబు నిర్దేశించిన 'పంచసూత్రాల' పథకం వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులకు దోహదపడుతుందని చైర్మన్లు అభిప్రాయపడ్డారు.

# పక్కాగా ఓటరు జాబితాల మ్యాపింగ్

## బీఎల్ఓలకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ ఆదేశం



అనంతగిరి ,రాష్ట్ర ఎన్ని కల ప్రధాన అధికారి వివేక్‌యాదవ్ ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలో పర్యటించారు. కొత్తూరు పంచాయతీ శివలింగపురం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో 280, 281 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అంతకుముందు బీఎల్ వోల విధులు, పనితీరును పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఓటర్ల మ్యాపింగ్‌ను ఏ విధంగా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. 2026 ప్రత్యేక ఓటరు ముసాయిదా సవరణలో భాగంగా పాత ఓటరు జాబితాలతో సరిపోల్చి కచ్చితమైన జాబితాలను మ్యాపింగ్ చేయాలని బీఎల్‌వోలను ఆదేశించారు. 280, 281 పోలింగ్ కేంద్రాల పరిధిలో 60 శాతం మ్యాపింగ్ పూర్తికావడంపై సంతృప్తి వ్యక్తం చేశా రు. అనంతరం రాజకీయ పార్టీలకు చెందిన బూత్ ఏజెంట్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడారు.

# ప్రవాసాంధ్రులు ఏపీ అభివృద్ధికి కొండంత బలం

(మొదటి పేజీ తరువాయి)

అమెరికాలో పర్యటిస్తున్న ఆయన ఆదివారం డాల్‌సలోని కర్టిస్ కల్ వెల్ సెంటర్‌లో నిర్వహించిన ప్రవాసాంధ్రుల సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా శ్రీహరిహర పీఠం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్నాయని.. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఉందని తెలిపారు. 'ఈరోజు స్పీడ్‌కు ఏపీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. అన్ని రంగాల్లో వేగంగా ముందుకెళ్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ.. ఇదే మా నినాదం.20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి, యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో మేం తిరగని దేశాలు లేవు. 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురాగలిగాం. తద్వారా 16లక్షల మందికి ఉపాధి కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే 3 నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటోంది' అని వివరించారు. ఇంకా ఏమన్నారంటే..చంద్రబాబు ఐటీని పరిచయం చేశాక హైదరాబాద్ రూపుమారిపోయింది. ఈరోజు బెంగళూరుకు పోటీ ఇస్తోంది. గతంలో ఐటీ.. ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీ. చంద్రబాబు ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికి అది అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా.. ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం చంద్రబాబు. కార్యకర్తలే టీడీపీ బలం. వారి త్యాగాలను గుర్తు పెట్టుకుంటాం. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య.. స్థానిక ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్‌లో నిలబడిన మంజులారెడ్డికే లోకేశ్ అండ. జై తెలుగుదేశం అన్నందుకు విజయవాడలో గాంధీ కంటిచూపు పోగొట్టుకున్నారు. అధికార గర్వంతో వై నాట్ 175 అన్నారు. ప్రజలు వై నాట్ 11 అన్నారు. చివరకు ఆ పార్టీని భూస్థాపితం చేశారు.అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అంటారు. కానీ మీరు ఎంఆర్ఐలు.. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఏపీ వైపే చూస్తుంది. మీ ఊరి వైపు ఉంటుంది. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు 6నెలలు, ఏడాది ముందు వచ్చి ఏ పదవీ.. డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేని విధంగా 94 శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. రాబోయే రోజుల్లో ఈ రికార్డులు తిరగరాస్తాం.రెడ్‌బుక్ తన పని తాను చేసుకుంటూపోతోంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్ష సాధింపులకూ పాల్పడడం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. అయితే వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం.సమావేశానికి హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలకు లోకేశ్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తాను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశానని, రెండేళ్లు వాషింగ్టన్ డీసీలో ప్రపంచ బ్యాంకులో పనిచేశానని తెలిపారు. స్టాన్‌ఫోర్డ్‌లో ఎంబీఏ చేశానని.. సుమారు 9ఏళ్లు ఇక్కడ ఉన్నానని, కానీ ఎన్నడూ లేని విధంగా ఈసారి డాలస్‌లో అడుగుపెట్టిన దగ్గర నుంచీ ఈ కార్యక్రమం వరకు తనకు ఘనస్వాగతం పలకడం మరచిపోలేనని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే యువగళం నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయన్నారు. ఈ సమావేశాన్ని చూసిన తర్వాత టీమ్ 11కి నిద్రపట్టదని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ అధ్యక్షుడు వేమూరి రవికుమార్, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కో-ఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్‌లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్ తదితరులు పాల్గొన్నారు.అమెరికాలో ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చారు. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడడం, ఆత్మహత్యలకు పాల్పడడం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. వారి గురించి కూడా ఆలోచించాలి. మీరు కేవలం జాబ్ సీకర్స్‌గా కాకుండా జాబ్ క్రియేటర్స్‌గా తయారుకావాలి. 2019లో నేను మంగళగిరిలో పోటీ చేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించాను. 1960 నుంచి పెద్ద ఎత్తున తెలుగువారు అమెరికాకు వచ్చారు. అద్భుతంగా రాణించారు. మన గౌరవాన్ని పెంచారు. ఇప్పుడు ఆ బాధ్యత మన భుజాలపై ఉంది. ప్రతిపక్షంలో ఉండగా మాకు అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టమొచ్చినా ఏపీఎన్ఆర్‌టీ మీకు అండగా నిలుస్తుంది.

# రాష్ట్రాన్ని గ్రోత్ ఇంజిన్‌గా మారుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

గెలుపించి, నిండు మనస్సుతో ఆశీర్వదించిన తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రెండేండ్లలో తెలంగాణను అన్ని రాష్ట్రాల్లో శిఖరాగ్రాన నిలిపేందుకు అనునిత్యం శ్రమిస్తున్నట్టు పేర్కొన్నారు."గత పాలన శిథిలాల కింద కొనఊపిరితో ఉన్న నవతరానికి కొలువుల జాతరతో కొత్త ఊపిరి పోశాం. రుణభారంతో వెన్ను విరిగిన రైతుకు దన్నుగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిపాం. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థిక మద్దతిచ్చి అదానీ, అంబానీల లెక్క వ్యాపారర ంగంలో నిలిపాం. బలహీనవర్గాల వందేండ్ల ఆకాంక్షలను కులగణనతో కొత్త మలుపులు తిప్పాం. వర్గీకరణతో మాదిగ సోదరుల ఉద్యమానికి నిజమైన సార్థకతను ఇచ్చాం. చదువొక్కటే బతుకు తెరువుకు బ్రహ్మాస్త్రం అని నమ్మి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల నిర్మాణ యజ్ఞానికి పునాదులు వేశాం. స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీకి శ్రీకారం చుట్టాం. "జయ జయహే తెలంగాణ" అన్న ప్రజాకవి అందెశ్రీ గేయానికి, జన ఆకాంక్షల మేరకు అధికారిక గుర్తింపు ఇచ్చాం. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆడబిడ్డలకు ఉచిత బస్సు పథకం, రూ.500కే గ్యాస్, సన్న ధాన్యానికి రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసే గొప్ప పథకాలన్నీ ఈ రెండేళ్ల సంక్షేమ చరిత్రకు సాక్ష్యాలు%ా%.." అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నేటి అవసరాలు తీర్చి, పేదల సంక్షేమం కూర్చి ఇదే అద్భుతమని తాము సరిపెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారత ప్రయాణం వందేండ్ల మైలురాయికి చేరే సందర్భం 2047 నాటికి మన తెలంగాణ ఎలా ఉండాలి? ఎక్కడ ఉండాలనే విషయమై లోతైన మథనంతో మార్గదర్శక పత్రం సిద్ధం చేసినట్టు వెల్లడించారు. గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు తాము ప్రాణం పోసినట్టు ఆయన వెల్లడించారు. ప్రపంచ వేదికపై తెలంగాణ రైజింగ్ రీ సౌండ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ రేపటి తెలంగాణ ప్రగతికి వేగుచుక్క అని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఇప్పటి వరకు ఒక లెక్క "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్" తర్వాత మరో లెక్క అని పేర్కొన్నారు. నిన్న, నేడు, రేపు..ఎప్పుడైనా ప్రజల ఆశీర్వాదమే తన ఆయుధమనీ, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వమనీ, వారి సహకారమే తనకు సమస్తమని తెలిపారు. తెలంగాణ తనకు తోడుగా ఉన్నంత వరకు, తన గొంతులో ఊపిరి ఉన్నంత వరకు తెలంగాణ రైజింగ్‌కు తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మెస్సీతో రేవంత్ రెడ్డి టీంఫుట్‌బాల్ మ్యాచ్...

## డిసెంబర్ 13న : ఏర్పాట్లపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

**హైదరాబాద్ /డిసెంబర్, 7,**

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని జట్ల మధ్య జరగనున్న ఎగ్జిబిషన్ మ్యాచ్ ఏర్పాట్లపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి డి. శ్రీధర్ బాబు ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 13న జరగనున్న ఈ మ్యాచ్ కోసం చేస్తున్న సన్నాహాలను తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తదితర ఉన్నతాధికారులు మంత్రులకు వివరించారు.

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, వేలాది మంది అభిమానులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, భద్రత, సౌకర్యం దృష్ట్యా అందరూ ముందుగానే వచ్చి తమ సీట్లలో కూర్చోవాలని సూచించారు. మెస్సీకి కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామని, ఆయనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర వీఐపీల రాకపోకల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనర్లు భద్రతా ఏర్పాట్లను నిశితంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. 'తెలంగాణ రైజింగ్' వేడుకల్లో భాగంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడానికి మెస్సీ స్వయంగా ఆసక్తి చూపారని భట్టి పేర్కొన్నారు. ఈ మ్యాచ్‌తో పాటు 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమానికి మెస్సీని గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. క్రీడలు, పర్యాటకం, పెట్టుబడుల ద్వారా రాష్ట్ర ప్రతిష్ఠను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు.

ఈ మ్యాచ్ కేవలం స్నేహపూర్వకమైనదే కాదని, ఒక సామాజిక లక్ష్యం కోసం మెస్సీ ఇక్కడికి వస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 'రేవంత్ రెడ్డి 9 వర్సెస్ లియోనెల్ మెస్సీ 10' పేరుతో జరిగే ఈ మ్యాచ్‌లో సీఎం జెర్సీ నంబర్ 9 ధరించనుండగా, మెస్సీ తన ఫేమస్ జెర్సీ నంబర్ 10తో బరిలోకి దిగనున్నారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన కొంతమంది విద్యార్థులకు సీఎం జట్టులో ఆడే అవకాశం కల్పించనున్నారు.

# రూ.610 కోట్ల రిఫండ్ లు

**ఇండిగో సంక్షోభంపై రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం**

**ప్రయాణికులకు రూ. 610 కోట్లు వాపస్ చేసిన ఇండిగో**

**విమాన టికెట్ల ధరలపై పరిమితులు విధిస్తూ ఉత్తర్వులు**

**రీషెడ్యూలింగ్ విమానాలకు అదనపు ఛార్జీలు రద్దు**

**క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న విమాన సేవలు**



**ఢిల్లీ/డిసెంబర్, 7,**

విమానయాన సంస్థ ఇండిగో ఎదుర్కొంటున్న కార్యకలాపాల సంక్షోభంపై కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కఠినంగా వ్యవహరించింది. రద్దయిన లేదా తీవ్రంగా ఆలస్యమైన విమానాలకు సంబంధించి ప్రయాణికులకు చెల్లించాల్సిన రిఫండ్‌లను ఆదివారం రాత్రి 8 గంటలలోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాల మేరకు ఇండిగో ఇప్పటివరకు సుమారు రూ. 610 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసినట్లు మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

విమానాల రద్దు కారణంగా తమ ప్రయాణాలను రీషెడ్యూల్ చేసుకునే వారి నుంచి ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయరాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రయాణికులకు తక్షణమే సహాయం అందించేందుకు, రిఫండ్, రీబుకింగ్ సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేందుకు ప్రత్యేక సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది.

ప్రభుత్వ జోక్యంతో ఇండిగో పనితీరు క్రమంగా మెరుగుపడుతోందని, విమానాల షెడ్యూల్స్ సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. శుక్రవారం 706 విమానాలు నడపగా, శనివారానికి ఆ సంఖ్య 1,565కు పెరిగింది. ఆదివారం చివరి నాటికి 1,650కి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇతర దేశీయ విమానయాన సంస్థల కార్యకలాపాలు సజావుగా పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని తెలిపింది. ఇండిగో విమానాల రద్దుతో పెరిగిన డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని టికెట్ ధరలు అమాంతం పెరగడంతో, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని ధరలపై పరిమితి విధించింది.

TO-DAY TELANGANA
Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# తెలంగాణలో ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు యువకులు మృతి





**హైదరాబాద్, డిసెంబరు7 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాల నివారణపై ఎంతగానో అవగాహన కల్పిస్తున్నాయి. కొంతమంది వాహనదారులు అత్యంత వేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆయా ఘటనల్లో వాహనదారులు మృతిచెందుతుండటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో మరో ఘోర ప్రమాదం జరిగింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు పోలీసులు వెల్లడించారు.లాలాగూడ పీఎస్ పరిధి లాలాపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. డివైడర్‌ను కారు అత్యంత వేగంతో వచ్చి బలంగా ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో నలుగురు యువకులు ఉన్నారు. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో గాయపడిన మరో ఇద్దరు యువకులను హుటాహుటిన స్థానిక ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు.ఈ ఘటనలో మృతిచెందిన వారు మల్కాజ్‌గిరికి చెందిన హర్షిత్ రెడ్డి(22), చెంగిచర్లకు చెందిన శివమణి (23)గా గుర్తించారు. నలుగురు స్నేహితులు కీసర నుంచి తార్నాకాకు టిఫిన్ చేసేందుకు వెళ్తుండగా ఈఘటన జరిగింది.ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం జరగడంతో లాలాపేటలో ట్రాఫిక్ స్థంభించింది. రోడ్డుకు అడ్డంగా ఉన్న కారును పోలీసులు పక్కకు పెట్టి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# తెలంగాణలో చలి పులి పంజా ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**హైదరాబాద్ :**తెలంగాణలో చలి పులి పంజా విసురుతోంది. చాలా ఏరియాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోతున్నాయి. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బలమైన శీతల గాలులు వీచడం, కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోవడం ఇందుకు ప్రధాన కారణంగా పేర్కొంది. వాతావరణ శాఖ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయన్నారు. చల్లని ప్రభావం ముఖ్యంగా రాత్రి, సాయంత్రం, తెల్లవారుజామున అత్యధికంగా ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెరుగుతున్న చలి తీవ్రత దృష్ట్యా.. పౌరులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ కేంద్రం విజ్ఞప్తి చేసింది.రాష్ట్రంలోని ఏడు జిల్లాలకు నేడు ఎల్లో అలర్ట్ జారీ చేసారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, కామారెడ్డి, నిర్మల్, సంగారెడ్డి జిల్లాల్లో చల్లటి గాలులు తీవ్రంగా వీస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. చల్లని పరిస్థితుల కారణంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీలు సురక్షితంగా ఉండాలని చెప్పారు. ప్రభావిత ప్రాంతాల ప్రజలు తప్పనిసరిగా తగినంత వెచ్చని దుస్తులు ధరించాలి, రాత్రి వేళల్లో బయట తిరగడం తగ్గించాలని..వృద్ధులు, పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.చల్లని గాలులు, తక్కువ ఉష్ణోగ్రతల వల్ల ఏర్పడే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులు, వాహనదారులు, సామాన్య ప్రజలు కూడా అదనపు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉదయం వేళల్లో రోడ్లపై పొగమంచు ప్రభావం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి వాహనదారులు నెమ్మదిగా అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలు చలికి తగిన విధంగా దుస్తులు ధరించి సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే ప్రజలు వేడి ప్రాంతాల్లో నివాసం ఉండటం మంచిదన్నారు. రాబోయే రోజుల్లో చలి తీవ్రత మరింత పెరుగుతుందని ప్రజలు అందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇప్పటికే హైదరాబాద్ నగరంతో పాటు చాలా ప్రాంతాల్లో 15 డిగ్రీలకు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్నారు.

# వరంగల్ జిల్లాలో పోలీసుల అత్యుత్సాహం బీఆర్ఎస్ ప్రచార రథం అడ్డుకుని వేధింపులు



**వరంగల్ జిల్లా:** పంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, పోలీసులు అత్యుత్సాహం చూపించారు. బీఆర్ఎస్ ప్రచార రథాన్ని అడ్డుకుని డ్రైవర్‌ను వేధింపులకు గురిచేశారు. కాంగ్రెస్ ప్రచారమయ్యేంత వరకు బీఆర్ఎస్ ప్రచార రథం తిరగకూడదని పోలీసులు హుకుం జారీ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నియోజకవర్గమైన వర్ధన్నపేటలోని పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏను గల్లు గ్రామంలో తిరుగుతున్న బీఆర్ఎస్ ప్రచార రథాన్ని పోలీసులు అడ్డుకున్నారు. బీఆర్ఎస్ ప్రచా ర రథాన్ని అడ్డుకుని డ్రైవర్‌ను వేధింపులకు గురిచేశారు. గ్రామంలో కాంగ్రెస్ ప్రచారం అయి పోయేవరకు బీఆర్ఎస్ ప్రచార రథం తిరగకూడదని పోలీసులు హుకుం జారీ చేశారు. ఇదిలా ఉంటే పర్వతగిరి మండలం మాల్యా తండాలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ వ్యవసాయ మార్కెట్‌లో కాంగ్రెస్ ప్రచారం చేశారు. అయినప్పటికీ ఎన్నికల అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

# కేయూ విద్యార్థులకు ఉప్మాలో పురుగులు




**హనుమకొండ చౌరస్తా :** కాకతీయ విశ్వవిద్యాలయం(కామన్ మెస్‌లో విద్యార్థులకు పురుగుల టిఫిన్ పెట్టడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఆదివారం ఉదయం ఉప్మా (నాటు రవ్వ) లో పురుగులు రావడంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టల్ డైరెక్టర్‌ను తొలిగించాలని డిమాం డ్ చేస్తూ విద్యార్థులు నిరసన తెలిపారు.వర్సిటీ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో హాస్టల్ డైరెక్టర్ విద్యార్థులకు నాణ్యమైన టిఫిన్, భోజనం అందించడంలేదని ఆందోళనకు దిగారు. గతంలో కూడా నాసిరకం భోజనం పెడుతున్నారని, ఉడికి ఉడకని అన్నం, నీళ్ల చారు, మెనూ పాటించడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఉన్నతవిద్య కోసం కాకతీయ యూనివర్సిటీకి వచ్చే విద్యార్థులు తిండి కోసం ఇబ్బందులు తప్పడంలేదని, ఇప్పటికైనా యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్ ద ృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరారు.

# పంచాయతీ ఎన్నికల బరిలో మాజీ మంత్రి తండ్రి




**సూర్యాపేట జిల్లా :** రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి జోరుగా సాగుతోంది. ఓ వైపు గ్రామాభివృద్ధికి యువత ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేస్తుంటే.. మరోవైపు జీవితానుభవం ఉన్న వృద్ధులు సైతం పెద్ద సంఖ్యలో బరిలోకి దిగుతుండటం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వృద్ధులు నామినేషన్లు వేయగా... మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి 95 ఏళ్ల వయసులో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం అత్యంత ఆసక్తికరంగా మారింది.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తండ్రి అయిన రామచంద్రారెడ్డి, 95 ఏళ్ల వయసులో సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన పుట్టి పెరిగిన సూర్యాపేట జిల్లా నాగారం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేస్తున్నారు. వయసును ఏమాత్రం లెక్క చేయకుండా రామచంద్రా రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ.. వారితో సరదాగా ముచ్చటిస్తూ, తనకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా రామచం ద్రారెడ్డి మాట్లాడుతూ.. తన శేష జీవితాన్ని గ్రామాభివృద్ధికి అంకితం చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. 95 ఏళ్లుగా నాగా రం గ్రామాన్ని దగ్గరుండి చూస్తున్నానని.. గ్రామానికి కావాల్సిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు తన విజయానికి కృషి చేయాలని కోరుతున్నారు. కాగా, ఆయనకున్న అపార అనుభవం, గ్రామంపై ఉన్న పట్టు సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించడానికి దోహదపడుతుం దని ఆయన అనుచరులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రామచంద్రారెడ్డి ఎన్నికల ప్రచారంలో ఆయన కుమారుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సైతం చురుకుగా పాల్గొంటు న్నారు. తండ్రికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించడం స్థానికంగా రాజకీయ చర్చకు దారితీసింది. అంతేకాకుండా.. రామచంద్రా రెడ్డి ప్రచారంలో పాల్గొంటున్న వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతు న్నాయి. ఒకవైపు ఈ వయసులో కూడా గ్రామం కోసం ఆయన చూపిస్తున్న నిబద్ధతను కొందరు ప్రశంసిస్తుంటే, మరోవైపు యువతకు అవకాశం ఇవ్వొచ్చు కదా అనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. రాజకీయాలు, అధికారం కుటుంబాలకే పరిమి తం అవుతు న్నాయనే చర్చకు ఈ నామినేషన్ దారి తీసింది.

# రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలన కోదండరాం ఎన్ని మార్కులు ఇచ్చారంటే





**హైదరాబాద్ :**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు, ముఖ్యంగా రేవంత్ రెడ్డి నాయకత్వానికి తాను 'డిస్టింక్షన్'తో మార్కులు వేస్తున్నట్లుగా వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలలో కొన్నింటిని మరింత మెరుగు అభిప్రాయపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓటమి తర్వాత ప్రజల్లోకి రాకపోవడంపై కోదండరాం స్పందించారు. కేసీఆర్ రాజకీయ శైలి మొదటి నుంచి అలాగే ఉంటుందని తాను అమలు చేయాలనుకునే రాజకీయ వ్యూహాలను ఒకే చోట కూర్చుని నిర్వహించే వైఖరి ఆయనకు ఉందని అన్నారు. అయితే, కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే తెలంగాణ రాజకీయాల్లో మరింత మంచి వాతావరణం నెలకొంటుందని ఆయన సూచించారు. అలాగే, కవిత కేసీఆర్ కుటుంబం నుంచి బయటకు రావడం అనేది బీఆర్ఎస్ పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాలను స్పష్టంగా చూపిస్తుందని పేర్కొన్నారు. ఆమె లేవనెత్తే ప్రశ్నలకు బీఆర్ఎస్ నేతలే సమాధానం చెప్పాలన్నారు.టీజేఎస్ పార్టీ కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా కొనసాగుతోందని కోదండరాం స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తమకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామని, నామినేటెడ్ పదవులు కూడా ఇస్తారనే ఆశతో తమ పార్టీ శ్రేణులు ఉన్నాయని తెలిపారు. ఇక ప్రాజెక్టుల విషయానికొస్తే.. తుమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించడం సరైన చర్య అని ఆయన సమర్థించారు. మేడిగడ్డ మరమ్మత్తులను నిపుణుల సూచనల మేరకు మాత్రమే ప్రభుత్వం చేపట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 'హైడ్రా' ద్వారా చెరువుల పునరుద్ధరణ జరుగుతోందని ఈ కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని కోదండరాం అన్నారు.మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టుపై కోదండ రాం మాట్లాడుతూ.. కూల్చివేతల కంటే ముందుగా అక్కడ నివసిస్తున్న ప్రజలకు పునరావాసం కల్పించి, ప్రక్షాళన మంచిదేనన్న భరోసా ఇచ్చి ఉంటే ఈ ప్రాజెక్టు ఉద్దేశం ప్రజలకు అర్థమయ్యేదన్నారు. అలా జరగకపోవడం వల్లే గందరగోళం నెలకొందని ఆయన విశ్లేషించారు. హెచ్ఐఎల్‌టీ పాలసీ ఉద్దేశం మంచిదని ఆ పాలసీ ద్వారా కాలుష్య కారక పరిశ్రమల తరలింపు జరుగుతుందని తద్వారా ఆ భూములను ప్రజా వినియోగం కోసం ఉపయోగించుకోవచ్చని కోదండరాం అభిప్రాయపడ్డారు. ఇక బీసీ రిజర్వేషన్ల అమలు ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ బాధ్య తగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధి మేరకు వ్యవహరించిందని, అయితే రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే అంశాన్ని బీజేపీ ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పాలన ఏరెండేళ్లు ఈ పథకాలు మీకు అందుతున్నాయా




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి నేటికి సరిగ్గా రెండు సంవత్సరాలు పూర్తయింది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రేవంత్ రెడ్డి సర్కారు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. వాటిలో ముఖ్యంగా గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం, కొత్త రేషన్? కార్డులు తదితర పథకాలు ఉన్నాయి. ఆయా పథకాల ముఖ్య ఉద్దేశం ఏంటి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎవరికి ఏ మేరకు లబ్ధి జరిగింది అనే విషయాలను ఇప్పుడు చూద్దాం.గృహజ్యోతి : ఈ పథకం కింద దారిద్ర్య రేఖకు దిగువన నివసించే కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేస్తున్నారు.జిల్లాలో లబ్ధి పొందుతున్న వినియోగదారులు :లబ్ధి పొందుతున్న వినియోగదారులు: 1,62,747 ప్రభుత్వం అందించిన రాయితీ : రూ.82.74 కోట్లుఇందిరమ్మ ఇళ్లు: రాష్ట్రంలో సొంతగూడు లే ఎంతో మంది పేదలు ఉన్నారు. అలాంటి వారికి సొంతింటి కలను నెరవేరుస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ మేరకు సర్కార్ కొలువుదీరాక ఈ పథకం కోసం నిధులను కేటాయించి అమలు చేస్తోంది. సొంతింటిని నిర్మించుకునేందుకు అర్హులైన లబ్ధిదారులకు రూ.5 లక్షల సాయాన్ని అందిస్తోంది. ముందుగా సొంత స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యం ఇస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు : 11,616నిర్మాణంలో ఉన్న ఇళ్లు : 7 వేలుఇప్పటివరకు చెల్లించిన మొత్తం : రూ.100 కోట్లకు పైగా నిధులురైతు రుణమాఫీ : ఎండనకా, వాననకా ఆరుగాలం కష్టపడే రైతన్నలకు మేలు చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పథకాన్ని తెచ్చింది. జిల్లాలో రైతులు బ్యాంకులు నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేశారు. మరికొంతమంది రైతులకు లబ్ధి జరగాల్సి ఉంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలు.రుణమాఫీతో లబ్ధిపొందిన రైతులు : 66,925 లబ్ధిపొందిన మొత్తం : రూ.284.35 కోట్లుమహిళలకు ఉచిత బస్సు ప్రయాణం : మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. జిల్లావ్యాప్తంగా ఈ స్కీమ్? విజయవతంగా అమలవుతోంది. అటు రూ.500లకే వంటగ్యాస్ పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు జారీ చేసిన జీరో టికెట్లు: 5.50 కోట్లుప్రభుత్వం వెచ్చించిన మొత్తం: రూ.190 కోట్లుఇప్పటి వరకు పంపిణీ చేసిన వంటగ్యాస్ సిలిండర్లు : 5,58,981ప్రజలకు అందిన రాయితీ: రూ.16,05,11,978 కొత్త రేషన్‌కార్డు లు : అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డుల జారీతో పాటు కుటుంబసభ్యుల పేర్లను కార్డుల్లో చేర్చారు.జిల్లాలో కొత్తగా జారీ చేసిన రేషన్‌కార్డులు : 37 వేలుకుటుంబసభ్యుల పేర్లు జత చేసినవి : సుమారు 60 వేలురాష్ట్రంలో రేషన్ లబ్ధిదారులకు ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఒక్కో యూనిట్‌కు ఆరుకిలోలు సరఫరా చేస్తున్నారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది నిరుపేదలకు లబ్ధిజరుగుతోందని ప్రభుత్వం చెబుతోంది.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భారీగా పట్టుబడ్డ మందుబాబులు



**హైదరాబాద్, డిసెంబర్ 07:** నగరంలో వారాంతపు తనిఖీల్లో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. శనివారం నిర్వహించిన వారాంతపు తనిఖీలలో మద్యం తాగి వాహనం నడుపుతున్న 474 మందిని పట్టుకున్నారు. వీరిలో ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు ఉన్నారు. వీరి తరువాతి స్థానంలో మూడు, నాలుగు చక్రాల వాహన డ్రైవర్లు ఉన్నారు. తొమ్మిది మందిలో ఆల్కాహాల్ లెవెల్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. తాగి వాహనాలు నడపం అనేది అమాయకుల ప్రాణాలకు ముప్పు తెస్తుందని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులుహెచ్చరించారుశనివారం 474 మంది మందుబాబులు ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డారు. వారిలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు - 381 మంది, తరువాత మూడు టైర్ల వెహికల్ డ్రైవర్స్ - 26 మంది, కార్లు వంటి ఇత వాహనదారులు - 67 మంది ఉన్నారు. తొమ్మిది మందిలో 300 ఎంజీ/100 ఎంఎల్ కంటే ఎక్కువ స్థాయి నమోదైంది. ఇది అత్యంత ప్రమాదకరం. వాహనదారులు సేవించిన బ్లడ్ ఆల్కహాల్ కాన్సంట్రేషన్ ఆధారంగా పోలీసులు కేసులను వర్గీకరించారు. పట్టుబడిన వారందరినీ సంబంధిత కోర్టు ముందు హాజరుపరుస్తారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, అమాయక ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమై.. ఎవరైనా మరణిస్తే, భారతీయ న్యాయ సంహిత %--% 2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ నేరానికి గరిష్ట శిక్షగా 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.

# రైజింగ్ తెలంగాణ కాదు అవినీతి తెలంగాణ



**హైదరాబాద్, డిసెంబర్ 07:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనపై బీజేపీ నేతలు నిప్పులు చెరిగారు. ఆదివారం హైదరాబాద్‌లో ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. రెండేళ్ల కాంగ్రెస్ నయవంచన పాలన పేరుతో.. కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలతో కూడిన ఛార్జ్‌షీట్‌ను ఈ కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందరరేగా రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలన.. వంచన పాలన తప్పితే మరొకటి కాదని మండిపడ్డారు.రేవంత్ పాలన 420 అని.. ఆయనది ఫేక్ పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలతో రేవంత్ రెడ్డి.. రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలను వంచించారని విమర్శించారు. ఈ హామీలపై తెలంగాణ ప్రజలతోపాటు బీజేపీ సైతం ప్రశ్నిస్తోందని స్పష్టం చేశారు. ప్రశ్నిస్తున్న సమాజానికి సమాధానం చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన సూచించారు. రేవంత్ రెడ్డికి చిత్త శుద్ధితోపాటు నిజాయితీ ఉంటే ఒక్కొక్క ప్రశ్నకు జవాబు చెప్పాలన్నారు. మోసం చేయడం.. ప్రజల ద ృష్టిని మళ్లించడం సీఎం రేవంత్ రెడ్డికి వెన్నతో పెట్టిన విద్యని ఎంపీ లక్ష్మణ్ అభివరి?ంచారు. రైజింగ్ తెలంగాణ అంటే ఏమిటో చెప్పాలంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.రైజింగ్ తెలంగాణ.. డ్రగ్స్ కల్చర్‌గా మారిపోయిందని, రైజింగ్ తెలంగాణలో గన్ కల్చర్ పెరిగిపోయిందంటూ ఆరోపించారు. పట్టపగలే పోలీసులను కాల్చి పడేస్తున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. పోలీసులకే దిక్కు లేదు, లా అండ్ ఆర్డర్ కుప్పకూలిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గన్, డ్రగ్స్, ఆన్ లైన్ గేమ్, ల్యాండ్ మాఫియా కల్చర్లలో రాష్ట్రం కూరుకుపోయిందన్నారు. రైజింగ్ తెలంగాణ కాదు ఇది అవినీతి తెలంగాణ అంటూ ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.


TO-DAY TELANGANA Telugu News Paper
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఫార్మా, ఐటీకి ఏపీ హబ్‌గా మారబోతోంది: మాధవ్



**విజయవాడ, డిసెంబరు7 :** ఫార్మా, ఐటీకి.. హబ్‌గా ఏపీ మారబోతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాల కోఆర్డినేషన్‌కు ఒక వార్ రూమ్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. (ఆదివారం) విజయవాడలో మాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పీవీఎన్ మాధవ్.వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాలకు మొదటి రోజున మధ్యప్రదేశ్ సీఎం మోహన్ సింగ్, శివరాజ్ సింగ్ చౌహాన్‌లను ఆహ్వానించామని తెలిపారు. వాజ్‌పేయి స్మృతివనం నిర్మిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. కూటమి పాలనకు వాజ్‌పేయి ఒక నిదర్శనంగా ఉంటారని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధికి వాజ్‌పేయి ఆద్యుడని వ్యాఖ్యానించారు. వాజ్‌పేయి శతజయంతి సందర్భగా ఆయన విగ్రహాలను ఏపీ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఏపీ పురోగతి చెందడానికి, దేశంలోనే ప్రథమ స్థానానికి రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని వివరించారు. రాయలసీమను ఒక పవర్ హౌస్‌గా అభివృద్ధి చేయనున్నారని చెప్పుకొచ్చారు. టెలికాం అత్యంత చౌకగా ఉండటానికి కారణం వాజ్‌పేయి అని తెలిపారు. ఈ నెల 11వ తేదీన ధర్మవరంలో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

# హిందూ మతంపై కుట్రలు సహించేది లేదు



**విశాఖపట్నం, డిసెంబర్ 07:** హిందూ మతంపై కుట్రలు సహించేది లేదని మాజీ ఎంపీ విజయ సాయి రెడ్డి స్పష్టం చేశారు. డబ్బు ఆశ చూపి.. మతం మార్చాలని ప్రయత్నిస్తే మాత్రం అటువంటి వారికి తగిన రీతిలో బుద్ధి చెప్పి.. గుణపాఠం నేర్పిద్దామని ఆయన పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా జరిగిన మత మార్పిడులపై కమిటీ వేసి విచారణ జరపాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. దేశం కోసం ధర్మం కోసం హిందువుల్లో ఉన్న అన్ని సామాజిక వర్గాలు ఒక్కటవ్వాలని విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు. అదే భారతదేశానికి రక్ష ..శ్రీరామ రక్ష అని తెలిపారు. ఈ మేరకు ఆదివారం విజయసాయిరెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా హిందూ మతంపై ఈ వ్యాఖ్యలు చేశారు.2019 ఎన్నికలకు ముందు అంటే.. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఆ పార్టీలో విజయ సాయి రెడ్డి కీలక నేతగా వ్యవహరించారు. అందుకే ఆయన సేవలను ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ గుర్తించి.. వరుసగా రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా విజయసాయిరెడ్డికి అవకాశం కల్పించారు. ఇక 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ అధికారం చేపట్టిన తర్వాత.. విజయసాయిరెడ్డి ప్రభవం దాదాపుగా తగ్గిపోయింది. ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ ఇన్‌ఛార్జ్‌గా ఆయన పరిమితమై పోయారు. ఆ తర్వాత ఆ బాధ్యతల నుంచి తప్పించి.. పార్టీలో కొత్త బాధ్యతలు అప్పగించారు.ఇంతలో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయాన్ని మూటకట్టుకుంది. ఈ ఎన్నికల్లో వైసీపీ కేవలం 11 స్థానాలకే పరిమితమై పోయింది. ఆ కొద్ది నెలలకే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి సైతం విజయసాయిరెడ్డి రాజీనామా చేశారు. అప్పటి వరకు సోషల్ మీడియా వేదికగా నిత్యం స్పందించే విజయ సాయిరెడ్డి ఆ తర్వాత తెరమరుగైపోయారు. మీడియా ముందుకే కాదు.. సోషల్ మీడియాకు సైతం ఆయన దూరంగా ఉన్నారు. అలాంటి విజయసాయిరెడ్డి.. తాజాగా తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించడం.. అది కూడా హిందూ మతంపై కుట్రలు చేస్తే సహించేది లేదంటూ ఆయన వ్యాఖ్యా నించడం చర్చకు తెర తీసింది. ఏదో ఒక పార్టీలో చేరే ఉద్దేశ్యం తోనే విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. దేశం కోసం ధర్మం కోసం.. అంటూ తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలతో జాతీయ పార్టీలో చేరే ఉద్దేశ్యంతోనే ఈ వ్యాఖ్యలు చేసి ఉంటారనే ఒక చర్చ నడుస్తోంది.

# ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డికి శిక్ష విధిస్తూ తీర్పు




ఆంధ్ర హైకోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఏయూ(ఆంధ్రా యూనివర్సిటీ) మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాదరెడ్డిపై హైకోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. నూకన్న దొర అంశంలో.. ప్రసాదరెడ్డి ఉద్దేశపూర్వకంగా కోర్టు ఆర్డర్స్‌ను పాటించలేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఆయన కోర్టు ధిక్కారానికి పాల్పడినట్లు నిర్ధారించిన హైకోర్టు... ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డికి నెలరోజుల సాధారణ జైలుశిక్ష, రూ.2వేల జరిమానా విధించింది. ప్రసాదరెడ్డి తరపు న్యాయవాది అభ్యర్థన మేరకు తీర్పు అమలును ఈనెల 22వ తేదీ వరకు సస్పెండ్ చేసింది.విచారణ సందర్భంగా హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ప్రసాదరెడ్డికి.. కోర్టు ఉత్తర్వులంటే ఏమాత్రం లెక్కలేదని ఆరోపించింది. పైగా ఆయన విచారణ సందర్భంగా తన సొంత తెలివితేటలు వాడుతూ, మొండివైఖరి అవలంబించారన్నది. ఆయన వరుసగా కోర్టు ఆదేశాలు ఉల్లంఘించారని.. ఇలాంటి వ్యవహార శైలి.. న్యాయపాలనకు తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుందని న్యాయస్థానం ఆక్షేపించింది. ఇలాంటి వ్యక్తిపై కనికరం చూపితే న్యాయవ్యవస్థకు నష్టమని ఘాటుగా వ్యాఖ్యానించింది.అసలు వివాదం ఏంటంటే.. 19 సంవత్సరాల క్రితం అంటే 2006 జులైలో..నూకన్నదొర అనే వ్యక్తి ఏయూ సైన్స్, టెక్నాలజీ కళాశాల బోటనీ విభాగంలో బోధనా సిబ్బందిగా చేరారు. తర్వాత రోజుల్లో ఆయన అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా (ఒప్పందంపై) కొనసాగుతూ 17 ఏళ్ల పాటు ఆయన సేవలు అందించారు. అయితే, 2022 నవంబర్ 18న ఏయూ వీసీగా వచ్చిన ప్రసాదరెడ్డి.. నూకన్నదొరను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతటితో ఆగక.. నూకన్న దొరకు... 2022 మే నుంచి చెల్లించాల్సిన జీతం బకాయిలను నిలిపివేశారు.దీనిపై నూకన్నదొర 2023లో హైకోర్టును ఆశ్రయించారు. 2023 మార్చి 7న విచారణ జరిపిన న్యాయమూర్తి, నూకన్నదొరను అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కొనసాగించాలంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. కానీ, ఈ ఉత్తర్వులను అమలు చేయడంలో ఏయూ యాజమాన్యం విఫలమైంది. దీంతో, అప్పటి వీసీ ప్రసాద రెడ్డిపై నూకన్నదొర హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు న్యాయ మూర్తి, ప్రసాదరెడ్డి ఉద్దేశపూర్వకంగా కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదని నిర్ధారించారు. అందుకే, ఈ ఏడాది నవంబర్ 20న ప్రసాదరెడ్డికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ తీర్పు ప్రతి తాజాగా అందుబాటులోకి వచ్చి ంది.ఈ క్రమంలో ప్రసాదరెడ్డి తరఫు న్యాయ వాది.. తీర్పుపై స్పందిస్తూ.. తన పిటిష నర్ అప్పీల్ దాఖలు చేసుకునేందుకు వీలుగా తీర్పు అమలును సస్పెండ్ చేయాలని కోర్టును కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన న్యాయమూర్తి, ఆరు వారాల పాటు తీర్పు అమలును నిలిపివేశారు. ఈ లోగా అప్పీల్ దాఖలు చేయకపోయినా.. లేదంటే దాఖలు చేసిన అప్పీల్లో స్టే రాకపో యినా.. డిసెంబర్ 22న సాయంత్రం 5 గంటలలోపు ప్రసాదరెడ్డి.. హైకోర్టు రిజిస్ట్రార్ ముందు లొంగిపోవాలని ఆదేశించారు.

# వైసీపీకి బిగ్ షాక్ కాకాని గోవర్ధన్ రెడ్డిపై మరో కేసు




**నెల్లూరు, డిసెంబరు7 :** మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాని గోవర్ధన్ రెడ్డికి మరో బిగ్ షాక్ తగిలింది. వెంకటాచలం పోలీస్ స్టేషన్‌లో కాకణిపై ఆదివారం మరో కేసు నమోదు చేశారు. మాజీమంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిపై కాకాని పరుష పదజాలంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని చవటపాలెం సొసైటీ చైర్మన్ రావూరు రాధాకృష్ణ నాయుడు వెంకటాచలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కాకణిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. నకిలీ మద్యం కేసుల్లో కీలక ఫైళ్లు.మరోవైపు.. మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి నకిలీ మద్యం కేసుల్లో కీలక ఫైళ్లు మాయం అయ్యాయి. 2014 ఎన్నికల్లో గోవా నుంచి నకిలీ మద్యానికి లేబుళ్లు వేసి, ఓటర్లకు పంపిణీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. నకిలీ మద్యం తాగి అప్పట్లో పలువురు మృతిచెందగా... వందలాది మంది తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. 2018లోనే కొన్ని కీలక ఫైళ్లు మిస్ అయినట్లుగా విజయవాడ ప్రత్యేక కోర్టు నిర్ధారించింది. ఈ క్రమంలో సీఐడీకి కేసును అప్పగించింది న్యాయస్థానం. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో ఈ కేసు దర్యాప్తు చేయలేదు. ప్రస్తుతం మళ్లీ తెరపైకి ఈ కేసు వచ్చింది. ఈ కేసును నీరుగార్చేందుకే కీలక ఫైళ్లు మాయం చేశారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# శాప్‌తో ఏసీఏ కలిసి అన్ని క్రీడలు ప్రోత్సహించేలా కృషి: ఎంపీ కేశినేని చిన్ని



**విజయవాడ,డిసెంబర్ 07:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్)తో కలిసి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తరఫున అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామని విజయవాడ ఎంపీ, ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని స్పష్టం చేశారు. ఆదివారం విజయవాడలో యోనెక్స్ -సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లోగో, పోస్టర్‌ను ఎంపీ కేశినేని శివనాథ్‌తోపాటు శాప్ చైర్మన్ రవినాయుడు, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్, ఏపీ బ్యాడ్మింటన్ అసోసియేషన సెక్రటరీ డాక్టర్ పి. అంకమ్మ చౌదరి ఆవిష్కరించారు.అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాటాడుతూ.. యువతలో స్ఫూర్తి నింపేందుకు ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో ఇలాంటి నేషనల్ లెవల్ గేమ్స్ కాంపిటేషన్స్ మరెన్నో జరగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలో నలుమూలల క్రీడా పోటీలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని వివరించారు. ఏసీఏ తరఫున మంగళగిరి క్రికెట్ స్టేడియంతో పాటు, ఇంకొన్ని స్టేడియాల్లో అన్ని క్రీడలను ప్రోత్సహించే విధంగా బాడీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.యువతలో స్ఫూర్తి నింపేందుకు క్రీడా పోటీలు నిర్వహించాలని విజయవాడ ఎంపీ కేశినేని నాని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇలాంటి నేషనల్ లెవల్ గేమ్స్ కాంపిటేషన్స్ మరెన్నో జరగాలని ఆయన ఆకాంక్షించారు.క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించటంలో సీఎం చంద్రబాబు ముందుంటారని శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తెలిపారు. బ్యాడ్మింటన్ అంటే తెలుగు వారు అనే గుర్తింపు రావటానికి కారణం సీఎం చంద్రబాబు నాయుడని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ కొద్ది నెలలకే వైసీపీతోపాటు రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేశారు. అప్పటి వరకు సోషల్ మీడియా వేదికగా నిత్యం తెరమరుగైపోయారు మీడియా ముందుకే కాదు.. సోషల్ మీడియాకు సైతం ఆయన దూరంగా ఉన్నారు. అలాంటి తాజాగా తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించడంవిజ యవాడలో డిసెంబర్ 22 నుంచి 28 వరకు యోనెక్స్ -సన్ రైజ్ 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ జరుగుతుందని శాప్ చైర్మన్ రవినాయుడు వివరించారు.

# ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఈఓ చేతివాటం





**శ్రీ సత్యసాయి జిల్లా, డిసెంబర్ 07:** కదిరి రూరల్ మండలం ఎర్రదొడ్డి గంగమ్మ దేవాలయంలో ఈఓ చేతివాటం బయటపడింది. ఆలయానికి రక్షణగా ఉండాల్సిన కార్యనిర్వాహక అధికారియే చోరీకి పాల్పడి.. అడ్డంగా దొరికిపోయాడు. అసలేం జరిగిందంటే.ఎర్రదొడ్డి గంగమ్మ గుడి ఈఓ మురళీకృష్ణ.. ఆలయంలోని అమ్మవారికి సంబంధించిన 5 కిలోల వెండి ఆభరణాలు, చీరలు సహా ఇతర విలువైన వస్తువులు చాకచక్యంగా తస్కరించి చేతివాటం ప్రదర్శించాడు. ఎవరూ లేరనుకుని దోచుకున్న సామాగ్రితో తప్పించుకునేందుకు సిద్ధమయ్యాడు. గమనించిన భక్తులు, స్థానికులు.. అడ్డంగా అతణ్ని పట్టుకున్నారు. అనంతరం.. పోలీసులకు సమాచారం అందించారు. పట్టుబడిన మురళీకృష్ణ సహా అతడి కుటుంబ సభ్యులను ఆటోలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అమ్మవారి ఆభరణాలను తస్కరించేందుకు ప్రయత్నించిన ఈఓపై భక్తులు, స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యను పరిష్కరించకపోతే ఏపీలో గూడ్స్ రవాణా బంద్




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి అల్టీమేటం జారీ చేసింది. ఇటీవల కేంద్రం పెంచిన టెస్టింగ్, ఫిట్‌నెస్ ఫీజు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న అర్ధరాత్రి నుంచి రైల్వే షెడ్స్, షిప్‌యార్డుల్లో గూడ్స్ రవాణా నిలిపివేయాలని ఆ సంఘం నిర్ణయించింది.ఈ మేరకు విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. కేంద్రం పాత వాహనాపపై అదనపు టెస్టింగ్, ఫిట్‌నెస్ ఛార్జీల పెంపు సరికాదని అన్నారు. దీని వల్ల సరకు రవాణా యజమానులపై పెనుభారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేవారు. కేంద్రం పెంచిన ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించే అధికారం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తీసుకోకపోతే రాష్ట్రంలోని 10 వేల గూడ్స్ లారీలు ఆగిపోతాయని వివరించారు.

# దోపిడీ ధర్మాన్ని పాటిస్తున్న కూటమి నాయకులు : వైసీపీ మాజీ మంత్రి కాకాణి




**అమరావతి :** ఏపీలో టీడీపీ కూటమి పాలకులు దేవుడి భూములను కబ్జాచేశారని వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి(అన్నారు. నెల్లూరులో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి సోమిరెడ్డి అక్రమాలపై పోరాటాలు చేసినందుకే తనపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందని మండిపడ్డారు. ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేసి అరాచక పాలనకు తెర దించుతున్నారని మండిపడ్డారు . వైఎస్ జగన్ నేతృత్వంలో ఏర్పడ్డ వైసీపీ ప్రభుత్వం దేవుడి భూములను కాపాడిందని వెల్లడించారు. దమ్ము, ధైర్యం ఉంటే సోమిరెడ్డి నార్కో అనాలిసిస్ టెస్ట్‌కు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. 1980లో అనే దాత కాకుటూరు శివాలయానికి భూములివ్వగా సోమిరెడ్డి కబ్జా చేశారని ఆరోపించారు. కోటి రూపాయలు తీసుకుని దేవుడి భూమిని అక్రమార్కులకు కట్టబెట్టారని విమర్శించారు.

# కడప మేయర్ ఎన్నిక కోసం నోటిఫికేషన్ జారీ




**కడప :** కడప నగర పాలక సంస్థ మేయర్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 11వ తేదీన ఉదయం 11 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేటర్లు, ఎక్స్‌అఫీషియో సభ్యులు ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత సురేశ్ బాబును మేయర్ పదవి నుంచి తొలగిస్తూ ఇటీవల ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. డిప్యూటీ మేయర్‌గా ఉన్న ముంతాజ్ బేగంను తాత్కాలిక మేయర్‌గా నియమించింది. అయితే ఐదు నెలల్లో పాలకవర్గం పదవీకాలం గడువు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి తీర్మానాలు తప్పనిసరి కావడంతో మేయర్ ఎన్నిక అనివార్యమైంది. ఈ మేరకు మేయర్ పదవి కోసం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు.ఇదిలా ఉంటే ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్‌పై సురేశ్‌బాబు ఏపీ హైకోర్టులో శుక్రవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆయన వేసిన పిటిషన్‌పై ఈ నెల 9వ తేదీన విచారణ జరగనుంది.

# గోవా నైట్ క్లబ్ ప్రమాదం



**గోవా :** ప్రముఖ పర్యాటక ప్రదేశం గోవాలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. శనివారం అర్థరాత్రి బిర్చ్ నైట్ క్లబ్‌లో సిలిండర్ పేలింది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. ఈ ప్రమాదంలో మొత్తం 25 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ 25 మందిలో కొంతమంది మంటల్లో కాలిపోయి చనిపోగా.. మరికొంతమంది పొగ కారణంగా ఊపిరి ఆడక చనిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి వెళ్లారు. క్లబ్‌లో భద్రతా నిబంధనలు పాటించకపోవడంతోనే ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు. బిర్చ్ నైట్ క్లబ్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదానికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో ఏముందంటే.. నైట్ క్లబ్‌లో ఓ లేడీ డ్యాన్సర్ డ్యాన్స్ చేస్తూ ఉంది. ఆమె వెనకాల కొంతమంది డ్రమ్స్ వాయిస్తూ పాటలు పాడుతూ ఉన్నారు. జనం ఆ ఆట, పాటకు మైమరచిపోయి కేకలు వేస్తూ ఉన్నారు. ఇంతలో వారి వెనకాల పైకప్పు నుంచి మంటలు మొదలయ్యాయి. సెకన్లలో ఆ ప్రాంతం మొత్తం పొగతో నిండిపోయింది. దీంతో భయపడిపోయిన డ్యాన్సర్, ఇతర వ్యక్తులు అక్కడినుంచి పరుగులు పెట్టారు. నిప్పు కణికలు పైకప్పు నుంచి కిందకు రాలుతూ ఉన్నాయి. బాధిత కుటుంబాలకు 2 లక్షలు. భారత ప్రధాని నరేంద్ర మోదీ గోవా నైట్ క్లబ్ అగ్ని ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రధాని ఓ ప్రకటన విడుదల చేశారు.

# మైనర్‌పై అత్యాచారం కేసు న్యూజిలాండ్‌లో భారతీయుడికి ఏడేళ్ల జైలు



**న్యూజిలాండ్ :** భారత సంతతి ) కి చెందిన సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్ ) కి ఏడేళ్లు జైలు శిక్ష పడింది. ఇతడు 2023లో ఓ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలు రుజువు కావడంతో అధికారులు జైలుశిక్ష విధించారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సత్వీందర్ సింగ్ అనే క్యాబ్ డ్రైవర్ గత 11 ఏళ్లుగా న్యూజిలాండ్‌లో ఉంటూ క్యాబ్ నడుపుతున్నాడు. 2023లో ఒక రోజు రాత్రి మైనర్ ప్రయాణికురాలు క్యాబ్‌ను బుక్ చేసుకుంది. ఈ క్రమంలో సత్వీందర్ సింగ్ జీపీఎస్‌ను ఆఫ్ చేసి.. కారును మార్గం మళ్లించాడు. అక్కడ మైనర్‌పై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత బాధితురాలిని ఆమె స్నేహితుల ఇంటి దగ్గర వదిలేశాడు. సీసీ కెమరాల ఆధారంగా సత్వీందర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుపై తాజాగా అక్కడి న్యాయస్థానం విచారణ జరిపి.. ఏడేళ్లకుపైగా జైలుశిక్ష విధించింది.

# మోదీజీ నాకు న్యాయం చేయండి ప్లీజ్ పాక్ మహిళ ఆవేదన



**పాక్:** మోదీజీ.. ప్లీజ్ నాకు న్యాయం చేయరూ..’ అని పాకిస్థాన్‌కు చెందిన ఓ మహిళ భారత ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. భర్త తనను కరాచీలో వదిలేసి.. భారత్‌లో రహస్యంగా మరో పెళ్లికి సిద్ధమయ్యాడని ఆరోపిస్తూ.. ఈ తరుణంలో మీరే నాకు న్యాయం చేయాలని మోదీని అభ్యర్థించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. పాక్‌కు చెందిన నిఖితా నాగ్‌దేవ్ అనే మహిళ.. అదే దేశానికి చెందిన విక్రమ్ నాగ్‌దేవ్ అనే వ్యక్తిని 2020 జనవరి 26న హిందూ సంప్రదాయ పద్ధతిలో వివాహమాడారు. పెళ్లైన కొద్దిరోజులకే 2020 ఫిబ్రవరి 26న ఆమెను ఇండియాకు తీసుకొచ్చారు విక్రమ్. కొన్ని నెలల తర్వాత.. వీసా సమస్య సాకుతో 2020 జులై 9న ఆమెను బలవంతంగా అటారీ సరిహద్దు వద్ద వదిలేసి ఒంటరిగా పాక్‌కు పంపించారు. మళ్లీ తనను ఇండియాకు తీసుకువచ్చే ప్రయత్నం చేయలేదని నిఖిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియాకు వస్తానని ఎంత బతిమిలాడినా నిరాకరించాడని.. తనకు జరిగిన అన్యా యాన్ని వివరిస్తూ ఓ వీడియో పోస్ట్ చేశారామె. ఈ విషయంలో తనకు న్యాయం జరగకపోతే న్యాయవ్యవస్థపై మహిళలకున్న నమ్మకం సన్నగిల్లుతుందని.. తనకు అండగా నిలవాలని అభ్యర్థిం చారు నిఖిత.’నేను నిఖితా నాగ్‌దేవ్. విక్రమ్ నాగ్‌దేవ్ భార్యను. కరాచీ నుంచి మాట్లాడుతున్నాను. నా భర్త నన్ను మోసం చేసి.. భారత్‌కు వెళ్లి అక్కడే నివాసముంటున్నాడు. ప్రస్తుతం.. మధ్యప్రదేశ్ లోని ఇందోర్ ప్రాంతంలో ఉంటూ.. ఇంకొకరిని పెళ్లి చేసుకునేందుకు సిద్ధమయ్యాడు. నా భర్తపై చర్యలు తీసుకుని అతడిని వెంటనే పాకిస్థాన్‌కు పంపండి’ అని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశారు నిఖిత. తనకు జరిగిన అన్యాయాన్ని గురించి వివరిస్తూ.. 2025 జనవరి 27న లిఖిత పూర్వకంగా ఫిర్యాదుచేసినట్టు చెప్పుకొచ్చారు.

# బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారం

**లక్నో:** ఇద్దరు వ్యక్తులు బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. దానిని రికార్డ్ చేశారు. బాధిత కుటుంబం నుంచి రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. డబ్బు ఇవ్వకపోతే ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. గరోథా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతానికి చెందిన 13 ఏళ్ల బాలికపై ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిని రికార్డ్ చేశారు. బాధిత బాలిక కుటుంబాన్ని రూ.5 లక్షలు డిమాండ్ చేశారు. ఆ డబ్బు ఇవ్వకపోతే ఆ వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని వారు బెదిరించారు. కాగా, బాలిక కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో డిసెంబర్ 3న కేసు నమోదు చేశారు. నిందితులైన యువకులు గరోథా ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. శనివారం నిందితుల ఇంటిని చుట్టుముట్టారు. వారు కాల్పులు జరుపడంతో పోలీసులు ప్రతిగా కాల్పులు జరిపారు.

# సిద్ధూ మళ్లీ రాజకీయాల్లోకి అయితే ఒక కండిషన్



**న్యూఢిల్లీ:** నవజ్యోత్ సింగ్ సిద్ధూ తిరిగి యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వచ్చే అవకాశాలున్నాయని ఆయన భార్య, కాంగ్రెస్ నేత నవజ్యోత్ కౌర్ సిద్ధూ సంకేతాలు ఇచ్చారు. పంజాబ్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా సిద్ధూ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తే తన భర్త తిరిగి క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారని తెలిపారు. సిద్ధూ ప్రస్తుతం జీవనోపాధికి అవసరమైనంత సంపాదించుకుంటున్నారని, అవకాశం ఇస్తే రాష్ట్రానికి సేవలందించేందుకు రాజకీయాల్లోకి తిరిగి వస్తారని చెప్పారు. పంజాబ్ కాంగ్రెస్‌లో అంతర్గత పోరును నవజ్యోత్ కౌర్ ప్రస్తావిస్తూ, ఐదుగురు నేతలు ఇప్పటికే ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్నందున వారు సిద్ధూకు అవకాశం ఇవ్వకుండా అడ్డుకోవచ్చన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆ నేతలు సిద్ధూను ప్రమోట్ చేస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం అర్థం చేసుకుంటే అది వేరే విషయమని అన్నారు. సిద్ధూను డబ్బు ప్రభావితం చేయలేదని, పార్టీలకు ఇచ్చేందుకు తమ వద్ద డబ్బులు కూడా లేవని, ఇందుకు బదులుగా మంచి ఫలితాలు సాధించి పంజాబ్‌ను గోల్డెన్ స్టేట్‌గా మార్చగలమని కౌర్ ధీమా వ్యక్తం చేశారు. ‘ఎవరైనా రూ.500 కోట్ల సూట్‌కేసు ఇస్తే ముఖ్యమంత్రి కావచ్చు. కానీ మా విధానం అది కాదు’ అని అన్నారు. యాక్టివ్ పాలిటిక్స్‌కు సిద్ధూ దూరంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ, ప్రియాంక గాంధీ వాద్రాతో సిద్ధూకు సన్నిహిత సంబంధాలున్నాయని, కొద్ది నెలలుగా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని, 2024 ఎన్నికల్లోనూ ప్రచారం చేయలేదని చెప్పారు. కాగా, రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ సిద్ధూ తిరిగి ఐపీఎల్ క్రికెట్ కామెంటరేటర్‌గా వ్యవహరిస్తూ, ‘నవజ్యోత్ సిద్ధూ అఫీషియల్’ అనే యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించారు. అందు లో తన జీవిత అనుభవాలను, క్రికెట్ ఇన్సైట్స్, మోటివేషనల్ టాక్స్, లైఫ్‌స్టైల్ కంటెంట్‌ను అందిస్తున్నారు. ప్రజాసంక్షేమం కోసమే రాజకీయాలని, అది వ్యాపారం కాదని, తన రాజకీయ భవిష్యత్తును కాలానికే వదిలిపెట్టానని సిద్ధూ చెబుతున్నారు. పంజాబ్ అసెంబ్లీ తదుపరి ఎన్నికలు 2027లో జరుగనున్నాయి. కాగా, నవజ్యోత్ కౌర్ తాజా ప్రకటనతో సిద్ధూ తిరిగి రాజకీయయాల్లో వచ్చే అవకాశాలు బలంగా ఉన్నాయనే ఊహాగానాలకు తావిస్తోంది.


# విమాన సర్వీసుల రద్దుపై ఇండిగో కీలక ప్రకటన




**ఢిల్లీ:** గత వారం రోజుల వ్యవధిలో ప్రతిరోజు ఇండిగో వందలాది విమాన సర్వీసులను రద్దు చేసింది. దీనిపై సమీక్షించేందుకు అత్యున్నత స్థాయి సంక్షోభ నిర్వహణ బృందాన్ని (సీఎంజీ) ఇండిగో కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఏర్పాటు చేసింది. తమ విమాన సర్వీసుల రద్దు వ్యవహారం మొదలైన మొదటిరోజే కంపెనీ బోర్డు అత్యవసర సమావేశాన్ని నిర్వహించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని ఇండిగో అధికార ప్రతినిధి ఆదివారం వెల్లడించారు. విమాన సర్వీసుల రద్దుకు దారితీసిన కారణాలు, ఇంకెంత కాలం ఈ సంక్షోభం కొనసాగొచ్చనే పూర్తి వివరాలను ‘అత్యవసర సమావేశం’ కంటే ముందే కంపెనీ బోర్డుకు ఇండిగో యాజమాన్యం తెలియజేసిందన్నారు. ఇండిగో సీఎంజీలో సభ్యులు వీరే కొత్తగా ఏర్పాటు చేసిన అత్యున్నత స్థాయి సంక్షోభ నిర్వహణ బృందం (సీఎంజీ)లో ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా, కంపెనీ బోర్డ్ డైరెక్టర్లు గ్రెగ్ సారెట్‌స్కీ, మైక్ విటేకర్, అమితాబ్ కాంత్, సీఈఓ పీటర్ ఎల్బర్స్ ఉన్నారని ఇండిగో అధికార ప్రతినిధి తెలిపారు. విమాన సర్వీసుల రద్దు అంశంపై సమీక్షించి, పరిస్థితిని పర్యవేక్షించేందుకు సీఎంజీ ప్రతిరోజూ సమావేశమవుతోందన్నారు. ఇండిగో విమాన సర్వీసులను తిరిగి సాధారణ స్థితికి తెచ్చేందుకు అన్ని రకాల చర్యలను చేపడుతున్నారని చెప్పారు. ఈక్రమంలో సీఎంజీలోని సభ్యులు చాలామందితో ఫోన్‌లో మాట్లాడుతున్నారని, సీఎంజీలో సభ్యులుగా లేని డైరక్టర్లతోనూ సంప్రదింపులు జరుపుతున్నారని ఇండిగో అధికార ప్రతినిధి పేర్కొన్నారు. కస్టమర్లకు కలుగుతున్న అసౌకర్యాన్ని వీలైనంత త్వరగా దూరం చేసేందుకు, విమాన సర్వీసుల రద్దును ఆపేందుకే ఈ ప్రయత్నాలన్నీ జరుగుతున్నాయని తెలిపారు. ఇండిగో విమాన టికెట్లు రద్దయిన కస్టమర్లకు సకాలంలో రీఫండ్స్ అందించడంతో పాటు టికెట్లను క్యాన్సల్ చేసుకున్న వారికి రాయితీలను ఇస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి ప్రయాణాన్ని రీషెడ్యూల్ చేసుకునే అవకాశాన్ని కూడా తమ కస్టమర్లకు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. డీజీసీఏ నోటీసులు – ఇండిగో వివరణ వరుసగా ఆరో రోజు (ఆదివారం) ఇండిగో ప్రతిరోజు దాదాపు 2,300 విమాన సర్వీసులు నడుపుతుం టుంది. అయితే శుక్రవారం రోజు 1600, శనివారం రోజు 800 విమాన సర్వీసులను క్యాన్సల్ చేసింది. దీనిపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలంటూ శనివారం రోజు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, అకౌంటబుల్ మేనేజర్ పోర్క్వెరస్‌లకు పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) నోటీసులు పంపారు. విమాన సర్వీసుల ప్లానింగ్, పర్యవేక్షణ, వనరుల నిర్వహణలో లోపాల వల్లే ఇలా జరుగుతోందని డీజీసీఏ అభిప్రాయపడింది. తాము నిర్దేశించిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డీటీఎల్)ను పాటించే దిశగా ఇండిగో తగినన్ని ఏర్పాట్లు చేసుకోనందు వల్లే ఇలా జరుగుతోందని పేర్కొంది. ఈనేపథ్యంలోశనివార ం రోజు ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్, డీజీసీఏ చీఫ్ ఫైజ్ అహ్మద్ కిద్వాయ్‌లతో పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సమీక్షించారు. తాము నిర్దేశించిన గడువులోగా ఎఫ్‌డీటీఎల్ ప్రమా ణాలను పాటించేందుకు సిద్ధంగా ఇండిగో ఉండాలని కె.రామ్మోహన్ నాయుడు నిర్దేశించారు. అనంతరం ఈ అంశంపై ఇండిగో ఓ ప్రకటన విడుదల చేసింది.

నెట్‌వర్క్, సిస్టమ్, రోస్టర్ల రీబూట్ ప్రక్రియ కారణంగానే విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చిందని తెలిపింది. శనివారం రోజు తాము అత్యధికంగా 1,500 విమాన సర్వీసులను నడిపామని గుర్తుచేసింది. విమానాల రద్దుతో ప్రయాణికుల అవస్థలుఅకస్మా త్తుగా ఇండిగో విమాన సర్వీసులు రద్దు అవుతుండటంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వారు తమ గమ్యస్థానాలకు సకాలంలో చేరుకోలేక అవస్థలు పడుతున్నారు. కొందరైతే వ్యయప్రయాసలకోర్చి రైళ్లు, ప్రైవేటు వాహనాల్లో సుదూర గమ్యస్థానాలకు బయలుదేరుతున్నారు. ఒక విమాన సర్వీసును అకస్మాత్తుగా రద్దు చేసినప్పుడు, మరొక విమాన సర్వీసును బుక్ చేసుకునే అవకాశాన్ని తమకు వెంటనే కల్పిం చాలని ప్రయాణకులు కోరుతున్నారు. విమాన సర్వీసును రద్దు చేసి చేతులు దులుపుకుంటే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు.

# మమత ఓటమే లక్ష్యంగా కొత్త పార్టీ టీఎంసీ రెబల్ ఎమ్మెల్యే హెచ్చరిక



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో బాబ్రీ మసీదు తరహాలో మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన టీఎంసీ సస్పెండెడ్ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వచ్చేఏడాది ఎన్నికల్లో నాలుగోసారి ముఖ్యమంత్రిగా అధికారంలోకి రాకుండా చేస్తామని హెచ్చరించారు. తృణమూల్ ముస్లిం ఓటు బ్యాంకు ముగిసిపోతుందని అన్నారు. ‘పిక్చర్ అభి బాకీ హై’ అంటూ కామెంట్స్ చేశారుడిసెంబర్ 22న కొత్త పార్టీబెల్దాంగలో ప్రతిపాదిత బాబ్రీ మసీదుకు కబీర్ శనివారంనాడు శంకుస్థాపన చేశారు. ఆయన నుంచి బాబ్రీ మసీదు ప్రకటన వెలువడగానే పార్టీ నుంచి కబీర్‌ను సస్పెండ్ చేస్తున్నట్టు టీఎంసీ ప్రకటించింది. కాగా, డిసెంబర్ 22న కొత్త పార్టీని ఏర్పాటు చేయనున్నట్టు కబీర్ తాజాగా ప్రకటించారు. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఏఐఎంఐఎం పార్టీతో పొత్తుకు ప్రయత్నిస్తామని చెప్పారువచ్చే ఏడాది జరుగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 294 స్థానాలకు గాను 135 చోట్ల తమ అభ్యర్థులను నిలబెడతామని కబీర్ తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ పార్టీ ‘గేమ్ ఛేంజర్’ కానుందని చెప్పారు. ముస్లింల కోసం తమ పార్టీ పనిచేస్తుందని, ఐఏఎంఐఎంతో కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తామని, ఆ పార్టీతో టచ్‌లో ఉన్నామని తెలిపారు. ఽబాబ్రీ మసీదు తరహాలో మసీదు నిర్మాణంపై మాట్లాడుతూ, దేశంలోని పలు పారిశ్రామిక సంస్థలు తనకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇండియాలోని ముస్లింల వద్ద చాలా నిధులున్నాయని, బాబ్రీ నిర్మాణానికి వారు సాయం అందించనున్నారని చెప్పారు. మసీదు నిర్మాణం మత ఉద్రిక్తతలను పెంచే ప్రయత్నంగా బీజేపీ విమర్శిస్తుండగా, తాము సెక్యులర్ సిద్ధాంతాలను విశ్వసిస్తామని కబీర్ తెలిపారు. శనివారంనాడు నిర్వహించిన కబీర్ ఫౌండేషన్ ‘బాబ్రీ మసీదు’ ఈవెంట్‌కు 8 లక్షల మంది హాజరైనట్టు ఆయన చెప్పారు. ఇటుకలు, నగదు రూపంలో విరాళాలు వెల్లువెత్తుతున్నట్టు వెల్లడించారు. కాగా, పశ్చిమబెంగాల్‌లో మమతా బెనర్జీ టీఎంసీకి ముస్లింలు ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్నారు.

# హైదరాబాద్ లో బాబ్రీ మెమోరియల్ ప్రకటించిన తెహ్రీక్ ముస్లిం షబ్బన్




**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్‌లో బాబ్రీ మసీదు తరహాలో కట్టడం నిర్మిస్తామని తృణమూల్ కాంగ్రెస్ సస్పెండెడ్ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ ఇటీవల ప్రకటించిన క్రమంలో అన్ని సౌకర్యాలతో గ్రేటర్ హైదరాబాద్‌లో బాబ్రీ స్మారకం నిర్మిస్తామని హైదరాబాద్‌కు చెందిన ముస్లిం సంస్థ ఒకటి ప్రకటించింది. బాబ్రీ మసీదు కూల్చివేత జరిగి 33 ఏళ్లయిన సందర్భంగా ఈనెల 6న జరిగిన బహిరంగ సమావేశంలో తెహ్రీక్ ముస్లిం షబ్బాన్ అధ్యక్షుడు ముస్తాఖ్ మాలిక్ తాజా ప్రకటన చేశారు. బాబ్రీ యానివర్శిరీతో పాటు రొటీన్ పబ్లిక్ మీటింగ్‌లో గ్రేటర్ హైదరాబాద్‌లో బాబ్రీ మసీదు మెమోరియల్ నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్టు ఆయన చెప్పారు. ఈ మెమోరియల్‌లో కొన్ని సంక్షేమ సంస్థలను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఏ విధంగా దీన్ని నిర్మిస్తాం, ఎప్పుడు నిర్మిస్తాం అనే వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. రాముడి పుట్టిన జన్మస్థలంలో మసీదు కట్టడంపై చిరకాలంగా వివాదం కొనసాగడంతో బాబ్రీ మసీదును 1992లో కరసేవకులు కూల్చేశారు. రామమందిర నిర్మాణానికి 2019లో సుప్రీంకోర్టు మార్గం సుగమం చేయడంతో అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం జరిగింది. ప్రధాని నరేంద్ర మోదీ దీనిని ప్రారంభించడంతో పాటు ఇటీవల ధ్వజారోహణ నిర్వహించారు. బాబర్ పేరుతో కట్టడాలను వ్యతిరేకిస్తాంకాగా, సస్పెండెడ్ టీఎంసీ ఎమ్మెల్యే హుమయూన్ కబీర్ శనివారంనాడు ముర్షిదాబాద్‌లో బాబ్రీ మసీదు తరహాలో కట్టడం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేరోజు హైదరాబాద్‌లో బాబ్రీ మెమోరియల్ ప్రకటన వెలువడటం ఆసక్తికరం. బెంగాల్‌లో బాబ్రీ మసీదు శంకుస్థాపన వ్యవహారంపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వం పోలరైజేషన్‌కు పాల్పడుతోందని, బాబర్ పేరుతో ఎలాంటి కట్టడాన్నయినా భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. అయితే బీజేపీ వాదనను హుమయూన్ కబీర్ తోసిపుచ్చారు. మసీదు నిర్మాణం తన హక్కు అని, తాము రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఏమీ చేయడం లేదని చెప్పారు. ఎవరైనా మందిరం, చర్చి నిర్మించుకోవచ్చని, తాను మసీదు నిర్మిస్తున్నానని చెప్పారు. రూ.300 కోట్ల అంచనా వ్యయంతో ఈ నిర్మాణం చేపడతామని, గెస్ట్ హౌస్, మీటింగ్ హాల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# మూడేళ్లుగా కరెంటు బిల్లు కట్టని తేజ్ ప్రతాప్ యాదవ్



**బీహార్:** అసెంబ్లీ ఎన్నికల లో ఓటమి, కుటుంబ కలహాల నేపథ్యంలో ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పేరు ప్రముఖంగా వినిపించింది. తాజాగా ఆయనకు సంబంధించిన మరో విషయం వెలుగులోకి వచ్చింది. తేజ్ ప్రతాప్‌కు చెందిన ఓ ప్రైవేట్ ఇంటికి సంబంధించిన కరెంటు బిల్లు గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉంది. దాంతో ఆ మొత్తం రూ.3.6 లక్షలు దాటిందని మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ప్రస్తుతం తేజ్‌ప్రతాప్ ప్రభుత్వ నివాసంలో ఉంటున్నారు. అయితే పట్నాలో ఆయనకు చెందిన ఓ ప్రైవేటు ఇంటికి చివరిసారిగా 2022 జూలైలో కరెంటు బిల్లు చెల్లించారు. గత మూడేళ్లుగా దీనికి సంబంధించిన బకాయిలు పేరుకుపోయాయి. జరిమానాలతో కలిపి ఇప్పుడా మొత్తం కరెంటు బిల్లు రూ.3.61 లక్షలకు చేరింది. ఇక తేజ్‌ప్రతాప్ పేరు మీద మరో కరెంట్ కనెక్షన్ ఉన్నట్లు విద్యుత్తు శాఖ డేటా వెల్లడిస్తోంది. దీనికి సంబంధించిన బకాయిలు కూడా జరిమానాలతో కలిపి రూ.3,24,974 చెల్లించాల్సి ఉందని విద్యుత్ అధికారులు తెలిపారు. ఈ వ్యవహారం రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపుతోంది. బకాయిలు పేరుకుపోకుండా ఉండేందుకు బీహార్ ప్రభుత్వం ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేసింది. అయినప్పటికీ తేజ్ ప్రతాప్ తన నివాసానికి పోస్ట్‌పెయిడ్ మీటర్‌నే కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం రూ.25 వేల కంటే ఎక్కువ బిల్లు ఉంటే ఏ పోస్టుపెయిడ్ కనెక్షన్‌ను అయినా డీయాక్టివ్ చేయాలి. అయితే తేజ్‌ప్రతాప్ ఇంటి విద్యుత్ బిల్లు బకాయిలు రూ.3 లక్షలు దాటినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడీ వ్యవహారం కాస్త చర్చనీయాంశంగా మారింది.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# "పరోపకారార్థమిదం శరీరం"

"వినయం లేని విద్య
సుగుణం లేని రూపం
సదుపయోగం కాని ధనం
పరోపకారం చేయని జీవితం
వ్యర్థమైనది. వృధా!"

చాలా గుడార్ధం గల సందేశం అక్షర సత్యం కూడా! ఒకసారి మీరు కూడా విశ్లేషణాత్మకంగా పరిశీలించండి. ఎవరికైతే– తమ విద్యకు వినయం కూడా తోడైతే ఈ రెండింటినీ కలిగిన ఆ వ్యక్తుల పర్సనాలిటీలు బహు గొప్పవి. గుణం ముందు ధనం, మరియు రూపం వెలవెలపోతుంది. ఉన్న ధనాన్ని సదుపయోగం చేస్తూ పరోపకారం చేస్తేనే జీవితానికి అర్థం ఉంటుందని విశిదమవుతోంది. ఈ రోజుల్లో... ఈ పోకడ క్రమక్రమంగా కనుమరుగైపోతుంది. ప్రతిదానికీ డబ్బుతోనే ముడిపెడుతూ, డబ్బుంటే ఏదైనా చేయవచ్చులే అనే ధీమా, భ్రాంతి హెచ్చరిల్లుతోంది. అందుకే... కొందరు మనీ మేక్స్ మెనీ థింగ్స్ అంటారు. మరికొందరు మనీ మేక్స్ సోమెనీ థింగ్స్ అంటారు. ఇంకొందరైతే సర్వం "మనీ" అంటూ జీవిస్తుంటారు. ఏమో? కావచ్చునేమో? కానీ, మనీ క్రియేట్స్ సోమనీ ప్రాబ్లమ్స్ ఆల్సో అని కూడా గమనించాలి. నేటి రోజుల్లో ఆయా వార్తలను, సమాజంలో ఆయా సంఘటనలను పరిశీలిస్తే వాస్తవాలు వెళ్లడవుతుంటాయి. చివరకు కేవలం డబ్బు కోసం ఏదైనా చేయటానికైనా సిద్ధపడటం చాలా చాలా విచారకరం. చివరకు రక్త సంబంధాలను సైతం పూర్తిగ విస్మరిస్తున్నారు. ఇది బహు బాధాకరం.

ఇక నేటి రోజుల్లో అన్నీ డబ్బు చుట్టే తిరుగుతున్నాయి. వాస్తవానికి డబ్బే వ్యవస్థల చుట్టూ తిరగాలి. గతంలోనే నా గురువు... డబ్బు వెనక మనం పడొద్దు. డబ్బే మన వెనక పడాలి, అదీనూ ధర్మబద్ధంగా అని వివరించారు. అవును ఇది నగ్న సత్యం. అలాంటి ధనమే నిలుస్తుంది. బ్రతకడానికి డబ్బు అవసరమే కానీ కేవలం డబ్బు కోసం మాత్రమే బ్రతకటమనేది కరెక్ట్ కాదు. మనం ఎట్లా ఈ భూమి పైకి వచ్చామో పోయేటప్పుడు కూడా అట్లే పోతాం అనే నగ్న సత్యాన్ని మరిచి, కనీస విలువలు పాటించని జీవితాలను గమనిస్తున్నా%శీ%. చాలా విచారం.

"ధన మెచ్చిన మదమెచ్చును
మదమెచ్చిన దుర్గుణములు మానక హెచ్చున్
ధన ముడిగిన మద ముడుగును
మద ముడిగిన దుర్గుణంబు మానును వేమా!




ఈ విషయాన్ని కవి వేమన గారు ఏనాడో చెప్పారు.దీని భావం:– సంపదలు, ధనం, డబ్బు పెరిగే కొలదీ గర్వం పెరుగుతుంది. గర్వం పెరిగే కొద్దీ దుర్గుణాలు క్రమంగా చోటు చేసుకుంటాయి. సంపద, ధనం తగ్గితే గర్వం తనంతటతానే తగ్గిపోతుంది. గర్వం తగ్గిననాడు దుర్గుణాలు కూడా క్రమంగా తగ్గుతాయి.

దీని అర్థం ఇక ధనవంతులందరికీ గర్వం పెరుగుతూ, దుర్గుణాలు ఉంటాయని కాదు. ధనమే దుర్గుణాలకు మూల కారణం అని గ్రహించాలి. ఈ విషయాన్ని ఆనాడే యోగి వేమన వివరించారు. ఉదాహరణకు, నీతి నిజాయితీలతో సంపాదించే వ్యక్తి, ఖచ్చితంగా నియమాలను పాటిస్తూ వ్యవహరిస్తుంటారు. దీనికి వ్యతిరేకంగా అవినీతితో విచ్చలవిడిగా సంపాదించే వ్యక్తి నియమాలను తుంగలో తొక్కుతూ పక్కాదార్లు పడుతుంటాడు. విషయాలను గమనిస్తే సులువుగా అర్థమవ ుతుంది. శరీరంలో ప్రతి అవయవానికి రక్తం ప్రసరిస్తేనే శరీరం ఫిట్నెస్తో ఉంటుంది. అదే రీతుల్లో సమాజంలోనూ ధనం ప్రవహించాలి కానీ ఏ ఒక్కరి వద్దో లేదా కొందరి వద్దో నిల్వ ఉండటం అనేది సమాజాభివృద్ధికి తోడ్పడదు. ధనాపేక్ష ఉండొచ్చు కాని మితిమీరిన అతి ధనాపేక్ష పాపములో పడవేస్తుంది. పాపాలను చేయిస్తుంది. ఏదైనా సరే! అతి చేస్తే గతి చెడుతుంది కదా! ఇది ఉన్న రూలే! ఇక మితిమీరిన ధనాపేక్ష బీదలనూ ఇబ్బందులకు గురిచేస్తుంది. కడు బీదవారిని బాధ పెట్టడం అనేది కరెక్ట్ కాదు. అది మానవీయతకు మచ్చగా ఉంటుంది. సాధ్యమైతే చేతనయినంత సహాయం చేస్తూ వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. దీనినే పరోపకారం అంటారు.

దీనికి ఉదాహరణగా ఒక చిన్న కథ.

ఒక బృందావనంలో ముగ్గురు రాజకుమారులు వారి వారి స్తోమతను, గొప్ప స్థితులను పోల్చుకుంటూ ఉంటారు. ఆ సమయంలో ఒక కడుబీద వ్యక్తి వచ్చి చాల బీదరికంతో ఉన్నాను ఏదైనా సహాయం చేయమంటూ అభ్యర్థిస్తాడు. ఆ బీదవాడిని చూసి ముగ్గురు కసురుకుంటూ, విసురుగ పక్కకు వెళ్ళిపోతారు. అక్కడి నుండి ఆ బీద వ్యక్తి వెళ్తూ ఒక గుడిసె ముందు ఆగి, ఆకలిగా ఉంది ఏమైనా పెట్టమంటాడు. ఆ గుడిసెలో ఉన్న వ్యక్తి తనకు ఉన్నదాంట్లోనే కొంత తీసి భోజనం పెడతాడు. భోజనం తిన్న తర్వాత బీదవాని వేషంలో వచ్చిన దేవతాపురుషుడు ప్రత్యక్షమై, భోజనం పెట్టిన బీదవాన్ని నిండుగా దీవిస్తాడు. ఆ సమయంలో ప్రక్కనే ఉన్న రాజకుమారులను చూస్తూ, తోటివారికి అవసరతలో ఉన్నవారికి సహాయం చేసే వారే అసలు ధనవంతులు, గుణవంతులు, సంస్కారవంతులంటూ హితబోధ చేస్తాడు. దీంతో ఆ ముగ్గురు రాజకుమారులు సిగ్గుతో తలదించుకుంటారు. ఇది కథే కావచ్చు కానీ వాస్తవాలను వెల్లడి చేస్తుంది. గమనించాలి. అవసరంలో ఉన్న ఇతరులకు సమయానుకూలంగా సహాయ పడటంలోనే సంతృప్తి, గొప్పతనం గోచరిస్తుంది.


ఒకటి మాత్రం వాస్తవం, సంపద ఎంతైనా ఉండవచ్చు కాని ఆ సంపద ఆత్మను రక్షించలేదనేది కఠోర సత్యం. సంపద కలిగి ఉండడం అనేది తప్పు కాదు కాని ఆ సంపద వలన కలిగే శోధనల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలి. కేవలం ధనాన్ని, ఆస్తులను సంపాదించాలనే లక్ష్యంతో ఉంటే స్థితిమంతులం కావచ్చు. అదే పోకడ బలంగా కొనసాగితే మెల్లగ దురాశ అనేది చోటు చేసుకుంటుంది. ఇతరులకు చెందినది ఆశించడమే దురాశ అవుతుంది. "దురాశ దుఃఖానికి చేటు"గ ఏనాడో స్పష్టంగా చెప్పబడింది. పెడత్రోవ పట్టే కోరికలే దురాశకు కారణంగా ఉంటాయి. దురాశ కాదు, ధర్మాన్ని కలిగి ప్రవర్తించాలి. కనీస దయాదాక్షిణ్యాలను కలిగి జీవించడమే ధర్మానికి ఆధారం. దయ అంటే సకల జీవుల సుఖాన్ని, శ్రేయస్సును కోరడమే. సమస్త ప్రాణుల (జీవుల) పట్ల దయాగుణం కలిగి ఉండటం అనేది దేవతల లక్షణం. బీదలకు సహాయం చేసేవారు ఆ సమయంలో వారికి దేవతల వలె కనిపిస్తారు. బీదలకు సహాయం చేయడం అంటే ఇహలోక సంపదల కన్న ధన్యకరమైనదని గ్రహించాలి. ఒక్క వాక్యంలో చెప్పాలంటే, సరైన అవసరతలో ఉన్న బీదలకు సహాయం చేస్తే దేవతలకు చేసినట్లే, దీనికై మన పురాణాలను పరిశీలిస్తే మరిన్ని వెళ్లడవుతాయి. అవును విద్య ఉండాలి, విద్యతో పాటు వినియం ఉండాలి. విలువలతో సుగుణాలతో ఇతరులకు ఉపకారం చేసే జీవితాలు ధన్యమైనవి, అలాంటి వారి అందరికీ నా హృదయ పూర్వక వందనములు.



**డాక్టర్ ఎం.ప్రభు దయాల్ – కొత్తగూడెం**
**పూర్వ ప్రిన్సిపాల్, గిరిజన విద్యా కళాశాల, భద్రాచలం**
**మాజీ సెనెట్ మెంబర్, కాకతీయ విశ్వవిద్యాలయం– వరంగల్**
**జీవిత సభ్యుడు. ఐ ఏ టి ఈ**

# కరెంటు బిల్లులో సవరణ

**- సాంకేతిక లోపం కారణంగానే అధిక బిల్లు: అధికారులు**




**భద్రాద్రి కొత్తగూడెం:** గుండెలు గుబేలుమనేలా వచ్చిన కరెంటు బిల్లును విద్యుత్ శాఖాధికారులు సవరించారు. కొత్తగూడెం పట్టణంలోని ఓ ఐస్‌క్రీమ్ షాపునకు శనివారం ఇచ్చిన కరెంటు బిల్లు రూ.12,35,191/%--%లుగా రావడంతో సదరు షాపు యజమాని దానిని వాట్సప్ స్టేటస్‌గా పెట్టుకోవడంతో వివిధ పత్రికలు, న్యూస్ ఛానళ్లలో పబ్లిష్ అయ్యి వైరల్‌గా మారింది. దీంతో ఆదివారం విద్యుత్ శాఖాధికారులు స్పందించారు. హుటాహుటిన షాపు వద్దకు చేరుకుని తిరిగి కొత్త బిల్లును ఇచ్చారు. సవరించిన బిల్లులో రూ.55,550/%--% వచ్చింది. కాగా బిల్లులు ఇచ్చే మిషన్‌లో సాంకేతిక లోపం కారణంగానే ఎక్కువ బిల్లు వచ్చిందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విద్యుత్ శాఖాధికారులు చెప్పారు. వినియోగదారులు ఎవరికైనా ప్రతినెల వచ్చే బిల్లుకంటే అధిక బిల్లు వస్తే విద్యుత్ శాఖాధికారులను సంప్రదించాలని, సమస్యను పరిశీలించి, సాంకేతిక లోపం కారణంగా బిల్లు అధిక మొత్తంలో వస్తే సవరిస్తామని వివరించారు.

# హే పుష్పక్ సమయం మర్చిపోయావా రవాణా సేవలపై ప్రయాణికులు అసహనం



**హైదరాబాద్:** శంషాబాద్ విమానాశ్రయం వెళ్లేందుకు ఏసీగార్డ్స్ స్టేజి వద్ద ఉదయం తొమ్మిది గంటలకు అరగంటకు పైగా వేచి చూశారు. పుష్పక్ బస్సు మాత్రం అక్కడ ఆగకుండానే వెళ్లింది. సమయమంతా వృథా కాగా ప్రైవేట్? ఆటోను మాట్లాడుకుని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ అనుభవం హైదరాబాద్?కు చెందిన మనోహర్ ఎదురైంది. ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని మనోహర్ తెలిపారు. దీంతో ఎయిర్‌పోర్టు నుంచి తిరిగి రావడానికీ పడిగాపులు తప్పటం లేదు.

ప్రైవేటు క్యాబ్?లకు అవకాశం : హైదరాబాద్? నుంచి విమానాశ్రయానికి నిత్యం వేలాది మంది రాకపోకలు సాగిస్తున్నారు. అందుకు రవాణాకు అనుగుణంగా ఉండేదుకు 60 పుష్పక్ బస్సులను గ్రేటర్ ఆర్టీసీ నడుపుతోంది. 60 శాతం ఆక్యుపెన్సీతో ఇవి నడుస్తున్నాయి. డ్రైవర్లు ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించడంతో పరిస్థితి అంత బాగాలేదు. దాంతో చాలా మంది ప్రయాణికులు ప్రైవేటు క్యాబ్?లను ఆశ్రయిస్తున్నారు. వాటి ధర ఎక్కువే. పుష్పక్ బస్సులను కంటోన్మెంట్?, మియాపూర్? – 2 డిపోల నుంచి విమానాశ్రయం వరకు డ్రైవర్లు నడుపుతున్నారు. బస్సులు ఎలాంటి సమయపాలన పాటించడం లేదని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు క్యాబ్?ల వైపు మొగ్గుచూపుతున్నారు. ఆక్యుపెన్సీపై ప్రభావం పడుతోంది.భిన్నంగా ఉన్నాయని ప్రయాణికులు ఆవేదన : చెన్నై లాంటి నగరాల్లో తక్కువ ఛార్జీతోనే ఎయిర్‌పోర్టుకు ప్రజా రవాణా సదుపాయాలు కల్పిస్తున్నారు. కానీ ఇక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. దానికి తోడు పుష్పక్ బస్సు డ్రైవర్ల తీరు ఎవరికీ నచ్చడం లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు ఈ సమస్యను జటిలం చేస్తున్నాయి.ప్రమాదకర మలుపులతో భయపెడుతూ : శంషాబాద్ విమానాశ్రయం నుంచి మియాపూర్ క్రాస్‌రోడ్స్‌కు వెళ్లే పుష్పక్ బస్సులో ప్రయాణిస్తున్న సురేంద్ర అనే ప్రయాణికుడికి ఇలాంటి అనుభవమే ఎదురైంది. బస్సు బయలుదేరిన కొద్ది నిమిషాల్లోనే డ్రైవర్ ఒక చేత్తో ఫోన్‌ను ఆపరేట్ చేస్తున్నాడు. మరో చేత్తో స్టీరింగ్‌ను తిప్పుతూ ప్రమాదకరంగా బస్సు నడిపాడు. రంబుల్ స్ట్రిప్స్‌పై నెమ్మదిగా వెళ్లాలన్నది కూడా పట్టించుకోకుండా డ్రైవింగ్ చేస్తున్నాడు. దాంతో ప్రయాణికులు తీవ్రమైన అసౌకర్యానికి గురయ్యారు. ఇదేమని ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నెంబర్లకు ఫోన్? చేయండి : నిత్య జీవితంలో అందరూ ప్రయాణాలు చేస్తూనే ఉంటారు. ఎప్పుడోసారి ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొనే ఉంటారు. అలాంటి సంఘటలు మళ్లీ మళ్లీ జరగకూడదనుకుంటే ఆ డ్రైవర్లపైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. వారి దురుసు ప్రవర్తన వల్ల ఎవరి ప్రాణాలు చేయిజారకముందే ముందస్తుగా జాగ్రత్తపడడం చాలా అవసరముందని అభిప్రాయపడుతున్నారు. పుష్పక్ బస్సుల్లో అసౌకర్యం కలిగినా వెంటనే డిపో మేనేజర్లను 99592 26420 (మియాపూర్ డిపో–2), 99592 26143 (కంటోన్మెంట్ డిపో) నంబర్లలో అధికారులను సంప్రదించాలి. ఫిర్యాదులను చేయాలి. అప్పుడే సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయి.ప్రైవేట్? వాహనాల్లోనే ఎందుకంటే : రాపిడో వంటి వాటిల్లో ఆటోను బుక్? చేసుకున్న తక్కువ సమయంలోనే వస్తుందని, ఏ విధమైన ఆలస్యం ఉండదని ప్రయాణికులు అంటున్నారు. అనుకున్న సమయానికి చేరుకోవచ్చని, డ్రైవర్ల తీరుపై ఆందోళన చెందాల్సిన పనిలేదని, గా వెళ్లవచ్చని, సౌకర్యవంతంగా ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

# అంగన్వాడీ పిల్లలకు యూనిఫాం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు రంగం సిద్ధం

**హైదరాబాద్:** సాధారణంగా పాఠశాలలో ఏకరూపు దుస్తులు ధరించడం వల్ల పిల్లలో సమానత్వ భావన కలుగుతుంది. అయితే ఇదే విధానాన్ని ఇకపై అంగన్వాడీ కేంద్రాలలోనూ అమలు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. వివరాల్లోకి వెళితే,అంగన్?వాడీ కేంద్రాల పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలల తరహాలోనే పూర్వప్రాథమిక విద్యనభ్యసించే అంగన్?వాడీ పిల్లలకు దుస్తులు అందించి విద్యావ్యవస్థలో మార్పు తీసుకురావటానికి ఏర్పాట్లు చేస్తోంది. కాగా ఖమ్మం జిల్లాలో 19,392 మందికి రెండు జతల చొప్పున అందజేసేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది.ఎందుకీ దుస్తులు : అంగన్?వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. ఈ నేపథ్యంలో నర్సరీ పాఠశాలలకు దీటుగా వీటిని తీర్చిదిద్దటానికి చర్యలు చేపడుతోంది. ఏకరూప దుస్తులు ధరించడం ద్వారా పిల్లల్లో బాల్యం నుంచే క్రమశిక్షణ అలవడుతుంది. అలాగే ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా అందరూ ఒకే దుస్తుల్లో కనిపించడం వల్ల పేద, ధనిక వ్యత్యాసాలు తొలగిపోయి సమానత్వం పెంపొందుతుంది. ఆకర్షణీయమైన దుస్తులు పిల్లలను అంగన్?వాడీ కేంద్రాలకు వచ్చేలా ప్రోత్సహిస్తూ హాజరు శాతం పెంచటానికి దోహదపడతాయి.ఆర్థక అంశాలకు ప్రాధాన్యం : ప్రభుత్వం ఏకరూప దుస్తులు ఉచితంగా అందించి తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దుస్తుల తయారీ బాధ్యతను మహిళాశక్తి సంఘాలకు అప్పగించి ఉపాధి, భరోసా




కల్పిస్తుంది. అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఈ దుస్తులను అందిస్తుంది. ప్రత్యేక రకాలను ఎంపిక చేసి డిజైన్లను రూపొందించింది. బాలురకు చొక్కా, నిక్కరు, బాలికలకు ఫ్రాక్ (గౌను) సాధారణంగా ఉండేలా యూష్? కలర్, ఎరుపు రంగు ఫ్లోరల్ రంగులతో ఆకర్షణీయమైన కలయికలో దుస్తులను సిద్ధం చేసింది. ఒక్కో చిన్నారికి రెండు రంగులకు చెందిన రెండు జతలను అందజేస్తుంది.పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు : మరోపక్క రాష్ట్రంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేస్తోంది. అంగన్?వాడీ కేంద్రాలకు పూర్వ ప్రాథమిక విద్య కోసం వచ్చే పిల్లలందరికీ క్రమం తప్పకుండా పాలు అందించనున్నారు. సర్కారు ఉదయం పూట అల్పాహారం కింద ఉప్మా ఇస్తారు. అయితే అంగన్వాడీల్లోని 3 నుంచి 6 ఏళ్ల వయసున్న పిల్లలకు ఇప్పటి వరకు ఒక పూట అన్నం అందిస్తూ రోజుకు ఒక గుడ్డు చొప్పున ఇస్తున్నారు. ఇప్పుడు వీరికి అదనంగా 100 మిల్లీ లీటర్ల పాలు, ఉదయం అల్పాహారం కూడా ఇవ్వాలని అధికారులు ప్రణాళికలు రూపొంది స్తున్నారు.చిరుధాన్యాలతో పాటు పల్లి చిక్కీలు : జాతీయ స్థాయిలో పోల్చితే రాష్ట్రంలోని చిన్నారులు వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు, బరువు సరిగా లేనట్లు సర్వేల్లో వెల్లడైంది. ఈ లోపాన్ని అధిగమించేందుకు పలు కార్యక్ర మాలను, పోషకాహార ప్రణాళికను సంబంధిత శాఖ సిద్ధ చేస్తోం ది. కౌమార బాలికలకు చిరుధాన్యాలతో పాటు పల్లి చిక్కీలు ఇస్తున్న ప్రభుత్వం కొత్తగా వారికి అదనపు పోషకాహారం ఇవ్వాలని ఆలోచన చేస్తోంది.వంద రోజులు న్యూట్రిషన్? మిషన్? : ఈ మేరకు వంద రోజుల న్యూట్రిషన్ మిషన్? ప్రచారాన్ని త్వరలోనే నిర్వహించనుంది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ప్రజాసంబంధాల, పంచాయతీరాజ్?, వైద్య ఆరోగ్య, పౌరసరఫరాలు, విద్య, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలను సమన్వయం శిశు సంక్షేమశాఖ ముందడుగు వేయనుంది.

# బడాబాబులూ 'కూర' మృగాళ్లే! - ఇది హెూదాకు చిహ్నామా విలువల పతనమా?



**ఖమ్మం,:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో వన్యప్రాణుల(అడవి జంతువుల) వేట నిత్యకృత్యంగా మారుతోంది. సమాజంలో గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్నవ్యక్తులు ఈ వేటలో భాగస్వాములవటం, వేటాడిన మాంసాన్ని కొనుగోలు చేస్తుండటమనేది ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వెలుగుచూస్తున్నటున్నటువంటి కేసుల్లో సామాన్య వేటగాళ్లతో పాటు సమాజంలో పలుకుబడి కలిగిన వ్యక్తులు కూడా చిక్కుకోవటం లాంటి ఘటనలు చూస్తుంటే అడవి జంతువులకు భద్రత ఎక్కడుందనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.వేటగాళ్లకు పరోక్ష ప్రోత్సాహం : వేటగాళ్లు అడవుల్లో మాటువేసి వన్యప్రాణులను వేటాడిన తర్వాత కొనుగోలుదారులు ఎవరనే సమాచారాన్ని సేకరించి వారికి రహస్యంగా చేరవేస్తున్నారు. ఆందోళనకు గురిచేసే విషయం ఏమిటంటే రక్షణ బాధ్యత వహించాల్సిన వ్యక్తులే అక్రమంగా వేటాడిన మాంసాన్ని కొని వేటగాళ్లకు పరోక్షంగా ప్రోత్సాహిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎక్కడో అడవుల్లో వేటాడినటువంటి జంతువుల మాంసం వారాంతాల్లో(శని, ఆదివారాల్లో) పట్టణాలకు తరలివస్తుండటం ఈ వాదనకు బలం చేకూర్చుతోంది. ఫారెస్ట్ డిపార్ట్?మెంట్ అధికారులు సైతం ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నారు. సమాజంలో ఉన్నతస్థానాల్లో ఉన్నవారు ఇతరులకు చెప్పాల్సినవారే తమ విందులు, వినోదాల కోసం అడవి జంతువుల మాంసాన్ని కొనుగోలు చేస్తున్నారని చెబుతున్నారు.

# ఏందయ్యా ఇది.. పగలు రాజకీయం.. రాత్రి గాల్లోకి నిమ్మకాయలు లేపుతూ

**కొత్తగూడెం జిల్లా :** టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందుతున్నా.. ప్రజల్లోని మూఢనమ్మకాలు మాత్రం వీడటం లేదు. తాజాగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో చోటుచేసుకున్న క్షుద్రపూజల ఘటన ఈ విషయాన్ని మరోసారి రుజువు చేసింది. ఒక మాజీ సర్పంచ్ అభ్యర్థి అమాయక గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఈ తాంత్రిక పూజలకు పాల్పడుతున్నారని ఆరోపణలు రావడంతో.. గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలో ఉన్నారు.గాల్లో నిమ్మకాయ, రక్త తర్పణాలు.దమ్మపేట మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అభ్యర్థి నారపోగు నాగరాజు.. పగలు రాజకీయ నాయకుడిగా చలామణి అవుతూ.. రాత్రి సమయాల్లో ఈ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాగరాజు ఒక మాంత్రికుడిని తీసుకొచ్చి ఈ క్షుద్ర పూజలు చేయిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ పూజల్లో భాగంగా అన్నం రాసులపై జంతువుల మాంసం ఉంచి రక్త తర్పణాలు ఇస్తున్నట్లుగా గుర్తించారు.ముఖ్యంగా.. తాంత్రిక విద్యలతో నిమ్మకాయను గాల్లో నిలబెడుతూ ప్రదర్శించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ ) కావడంతో గ్రామస్తుల్లో భయం పెరిగింది. అమాయక గిరిజనుల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకోవడానికి.. వారిని వస్తున్నాయి. నాగరాజుకు గతంలో కూడా ఫేక్ పాస్ పుస్తకాల కేసులో జైలు శిక్ష అనుభవించిన చరిత్ర ఉందని, క్రిమినల్ మెంటాలిటీ కలిగిన ఇతను డబ్బే ధ్యేయంగా ఇలాంటి మూఢనమ్మకాలు వ్యాపింపజేస్తున్నాడని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రశాంతంగా ఉన్న తమ గ్రామంలో ఇటువంటి తాంత్రిక పూజలకు పాల్పడే వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, యువత డిమాండ్ చేస్తున్నారు. మూఢనమ్మకాల పేరుతో అమాయక ప్రజలను మభ్యపెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్న మాజీ సర్పంచ్ నాగరాజుపై పోలీసులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.మారుమూల గిరిజన గ్రామాల్లో ఇలాంటి క్షుద్రపూజలు, నరబలులు వంటివి జరగకుండా ఉండేందుకు మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని పలువురు నాయకులు, మేధావులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సాంకేతిక యుగంలో కూడా ఇలాంటి అనాగరిక పనులు జరగడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# ఎన్నికల వేల పల్లెల్లో జోరుగా మద్యం విక్రయాలు

**వైన్ షాపుల తలపిస్తున్న - కిరాణా షాపులు..**
**- పేరుకే కిరాణం.. అమ్మేది మాత్రం మద్యం**
**- మామూళ్ల మత్తులో - ఎక్సైజ్ అధికారులు**
**- ఫిర్యాదులు వస్తున్నా పట్టింపు కరువు**
**- ఛిద్రమవుతున్న సామాన్య కుటుంబాలు**
**- లంచాలు తీసుకోవడం మానుకొని చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**



**వికారాబాద్ జిల్లా డిసెంబర్ 8 పరిగి :** పచ్చని పల్లెల్లో జోరుగా మద్యం విక్రయాలు, చర్యలు తీసుకోవలసిన సంబంధిత శాఖ అధికారులు, విక్రయదారులు ఇస్తున్న ముడుపులు, తీసుకుంటూ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నట్టు ప్రజలు, ఆరోపిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల వేల పల్లెల్లో జోరుగా మద్యం విక్రయాలు సాగుతున్నాయి. వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, తండాల్లో చిన్నపాటి కిరాణా షాపులు ఏర్పాటు చేసుకొని వాటి సాకుతో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేపడుతున్నారు.ఎన్నికల సమయం కావడంతో తెల్లవారుజాము నుండి మధ్య రాత్రి వరకు మద్యం విక్రయిస్తూ... సొమ్ము చేసుకుంటున్నారు. ఒక్కో బాటిల్ పై 20 నుంచి 30 రూపాయల వరకు అధిక ధరకు విక్రయిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఏ గ్రామంలో చూసినా సుమారు ఐదు నుండి 10 కిరాణా షాపులలో అధికంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.. దీంతో తరచూ ఏదో గ్రామంలో అర్ధరాత్రి వరకు మద్యం సేయించి గ్రామాలలో గొడవలు పడుతూ... అల్లర్లు స ృష్టిస్తున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసినప్పటికీ మద్యం విక్రయించే దుకాణదారులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. పరిగి మండలంతో పాటు పూడూరు, దోమ, కుల్కచర్ల, చౌడాపూర్, మండలాల పరిధిలోని ఏ ఒక్క గ్రామంలో కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించిన దాఖలు లేవు, మద్యం విక్రయదారుల నుండి ప్రతినెల ముడుపులు తీసుకుంటున్నందుకే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.. దీన్నిబట్టి పరిగి ఎక్సైజ్ శాఖ అధికారులు అక్రమ మద్యం విక్రయాలను అరికట్టేందుకు పనిచేస్తున్నట్టు లేదు వారిని ప్రోత్సహిస్తున్నట్టు ఉందంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- పేరుకే కిరాణం.. అమ్మేది మాత్రం మద్యం**

అనేక మంది పేరుకు కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్యం వ్యాపారం చేస్తున్నారు. సొంత ఇళ్లలో పెద్ద ఫ్రిడ్జులు పెట్టుకొని మరీ విక్రయిస్తున్నారు. మరికొన్ని చోట్ల వైన్‌షాపుల యజమానులు ఆటోల ద్వారా మద్యాన్ని ఊరూరా సరఫరా చేస్తున్నారు. తమకు కేటాయించిన గ్రామాలకు నిత్యం ఆటోల ద్వారా పంపించి అమ్ముతున్నారు. దింతో మద్యం వ్యాపారం మూడు పువ్వులు%ఔ% ఆరుకాయలు అన్న చందంగా మార్చుకునేందుకు వైన్స్ దుకాణాల యాజమాన్యాలు సిండికేట్‌గా మారినట్లుగానూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం స్థానిక పోలీసులు సైతం సంపూర? మద్దతు ఇస్తున్నట్లుగా సమాచారం. తెర వెనుక ఆబ్కారీ శాఖ అధికారులు వంత పాడుతుండడంతో ఈ తంతు సాఫీగా సాగిపోతున్నది. మొన్నటి వేసవికాలంలో వైన్స్‌లో బీర్ల కొరత వేధించగా బెల్టుషాపుల్లో మాత్రం అధిక ధరలకు సులువుగా లభించాయి. బెల్ట్‌షాపు నిర్వాహకులను పావుగా మార్చుకొని విక్రయించిన బాటిళ్లపై కమీషన్ పొందుతున్నట్లుగా ఆరోపణలున్నాయి. మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలకే విక్రయించాల్సి ఉంటున్నందున కల్పిత కొరతతో అధిక లాభాలను బెల్టు దుకాణాల ద్వారా వ్యాపారులు ఆర్జిస్తున్నారు.

**- ఎన్నికల వేళ ఎని టైం వైన్..**

గ్రామాల్లో ఇప్పటికే స్థానిక సమస్యలు ఎన్నికల హడావిడి మొదలైంది. దీన్ని అదటంగా చేసుకొని ఎటువంటి అనుమతులు పొందకుండా సమయపాలన లేకుండా తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు మద్యం అందుబాటులో ఉంటుంది. గ్రామాల్లోని కూలి పనులు చేసుకునే నిరుపేదలు బెల్టుషాపులకు అలవాటుపడి కూలీ పనులకు సైతం పోకుండా ఆయా పార్టీల నాయకుల ద్వారా నిత్యం మద్యం మత్తులో ఊగుతున్నారు. ఒక మద్యం బాటిల్‌పై ఎంఆర్‌పీ రేటు కంటే 20 నుండి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అంటూ ఆరోపణలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో
బెల్ట్ షాపుల కారణంగా మద్యం మత్తులో గొడవలు పడుతూ అర్ధరాత్రి వరకు గ్రామాలలో నానా రభస చేస్తున్నారని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో అర్ధరాత్రి వరకు దర్జాగా మద్యం విక్రయిస్తున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు, మాత్రం మామూళ్ల మత్తులో ఉండి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. మద్యానికి బానిసైన కుటుంబాలు అప్పుల పాలై రోడ్డున పడుతున్నారు. నాయకులు చెప్పిన మధ్యమే కాకుండా చేసిన కష్టమంతా తాగుడికే ధారపోస్తున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి బానిసలవుతున్నారు. బెల్టుషాపుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవలసిన ఎక్సైజ్ శాఖ అధికారులు, మద్యం విక్రయదారుల దగ్గర ప్రతి నేల లంచాలు తీసుకుంటూ.. చూసి చూడనట్టు వ్యవహారిస్తునట్టు ఆరోపణలైతే గట్టిగానే వినిపిస్తున్నాయి

**- ఇంత జరుగుతున్నా నిద్రావస్థలో ఎక్సైజ్ శాఖ**

గ్రామాల్లో బెల్టు షాపులు విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నప్పటికీ, ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. అడ్డు అదుపు లేకుండా అక్రమ విక్ర యాలు జరుగుతున్నా పట్టించుకో వడం లేదదంటూన్నారు. "గ్రామాల్లో నిత్యం పర్యవేక్షణ చేసి, బెల్టు షాపులను అరి కట్టాల్సింది పోయి, ఎక్సైజ్ అధికారులు 'మామూళ్ల మత్తులో' జోగుతూ అక్రమ మద్యం షాపుల నిర్వాహకు లను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని. "స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి..**

గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహికుల పై సంబంధిత జిల్లా అధికారులు ద ృష్టి సరించి అక్రమంగా మద్యం విక్రయించే విక్రయదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామాలలో మద్యం విక్రయాలకు పూర్తిగా అరికట్టేందుకు క ృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత





**నారాయణఖేడ్ డివిజన్ పెద్ద శంకరంపేట** అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్పెషల్ పార్టీ సిబ్బంది పట్టుకున్నారు. ఆదివారం మద్యాహ్నం పెద్దశంకరంపేట నుండి టాటా ఏస్(ఎపీ 23 వై 9292) వాహనంలో 5 కాటన్ల మద్యాన్ని ప్రత్యేక సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యయ పరిశీలకులు జుల్ఫీ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో నిభంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికలు జరిగే అన్ని గ్రామాలలో స్పెషల్ టీంతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షాకీర్అలీ, ఏఎస్ఐ.చంద్రమోహన్, చంద్రన్న తదితరులున్నారు.

## సామూహికంగా భగవద్గీత పారాయణం



**నారాయణఖేడ్ డివిజన్ పేద్దశంకరంపేట.** పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయం లో ఆదివారం భక్తులు భగవద్గీత 18 అధ్యాయాలు సామూహికంగా పారాయణం చేశారు.భగవద్గీత తోపాటు విష్ణు సహస్రనా మాల పారాయణం. హనుమాన్ చాలీసా పారాయణం పటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు భక్తులు కొత్త ప్రభలు. రాయిని రాములు. లక్ష్మణ్ గుప్తా. అనంతం జోగినాథ్ జనార్దన్ రెడ్డి సంగమేశ్వర్ అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## కౌటాల ZP స్కూల్ లో అయిదుగురు ఉపాధ్యాయులకు మెమోలు

**కౌటాల 07 డిసెంబర్** ఆసిఫాబాద్ జిల్లా కౌటాల గత నెల 28న కౌటాల జడ్పీ ఉన్నత పాఠశాలలో విధుల్లో ఉన్న అయిదుగురు ఉపాధ్యాయులకు జిల్లా అదనపు కలెక్టర్, ఇన్ ఛార్జి డీఈఓ దీపక్ తివారీ మెమో జారీ చేసిన విషయం విదితమే. ఈమే రకు శనివారం సదరు ఉపాధ్యాయులకు మెమోలు అందినట్లు తెలుస్తోంది. మధ్యాహ్న భోజనం బాగా లేదంటూ విద్యార్థులు రోడ్డెక్కి ధర్నా నిర్వహిస్తున్నా విధుల్లో ఉన్న ఉపాధ్యాయులు స్పందించకపోవడంపై మెమో జారీ చేసి సదరు ఉపాధ్యాయుల వివరణ కోరినట్లు సమాచారం.

## గుణగంటి కన్నయ్య రెండో వర్ధంతి సందర్భంగా పలువురు కాంగ్రెస్





**సూర్యాపేట జిల్లా** సూర్యాపేట పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త గుణగంటి కన్నయ్య రెండవ వర్ధంతి సందరరేగా ఆయన కుటుంబ సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు ఆయనకు సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని తెలియజేశారు, అనంతరం సభాధ్యక్షులు గుణగంటి రాములు మాట్లాడుతూ గుణగంటి కన్నయ్య ఎంతో మానవతా వాది అని పేదల పెన్నిధి ఆయన పేదల కు ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించారని ఆయన గొప్పతనం గురించి కొనియాడారు, ఆయన మరణం సూర్యాపేట జిల్లా ప్రజలకు ఎంతో తీరని లోటు అని అన్నారు, ఈ కార్యక్రమంలో గుణగంటి వంశీ పాల్గొని మాట్లాడుతూ కన్నయ్య మరణం తీరనిలోటని తెలియజేశారు, ఆయన ఎన్నో కుటుంబాలకు ఆదర్శంగా నిలబడ్డారని తెలియజేశారు, ఆయన వర్ధంతి సందరరేగా పట్టణ కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆయనకు సంతాపం తెలియజేశారు

# అసలు రాగి (కాపర్) మన శరీరానికి ఎందుకు అవసరం..? ఏయే ఆహారాలను తినాలి..?

మన శరీరానికి కావల్సిన మినరల్స్ అనగానే ముందుగా మనకు క్యాల్షియం, పొటాషియం వంటివి గుర్తుకు వస్తాయి. అయితే అన్ని రకాల మినరల్స్ మనకు అవసరమే. ఒకటి ఎక్కువ కాదు, ఒకటి తక్కువ కాదు, అన్నింటినీ మనం సమానంగా లభించేలా చూసుకోవాలి. ఈ క్రమంలోనే కాపర్‌ను కూడా మనం తీసుకోవాల్సి ఉంటుంది. కాపర్ అంటే రాగి పాత్రలో నీటిని పోసి తాగితే చాలని, రాగి లభిస్తుందని అనుకుంటారు. అయితే అది వాస్తవమే అయినప్పటికీ అలా లభించే రాగి చాలా స్వల్ప పరిమాణంలో ఉంటుంది. కనుక రాగి మనకు సరిపోయినంతగా లభించేలా చూసుకోవాలి. అందుకు గాను మనకు పలు ఆహారాలు దోహదం చేస్తాయి. రాగి ఉండే ఆహారాలను తరచూ తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. పలు వ్యాధులను నయం చేసేందుకు కూడా రాగి మనకు ఉపయోగపడుతుంది. ఇది మనకు చాలా సులభంగా లభిస్తుంది.తినాల్సిన ఆహారాలు.. ఆలుగడ్డలు, చిలగడ దుంపలు, గుమ్మడికాయ విత్తనాలు, చియా సీడ్స్, పొద్దు తిరుగుడు విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, డార్క్ చాకొలెట్, మటన్ లివర్, ఆల్చిప్పలు, పుట్ట గొడుగులు, నువ్వులు, రొయ్యలు తదితర ఆహారాలను తరచూ తీసుకోవడం ద్వారా మనకు రాగి లభిస్తుంది. ఇక రాగి మనకు వయస్సును బట్టి అవసరం అవుతుంది. 19 ఏళ్లకు పైబడిన వారికి అయితే రాగి రోజుకు 900 మైక్రోగ్రాముల మోతాదులో




అవసరం అవుతుంది. గర్భిణీలకు 1000 మైక్రోగ్రాములు, పాలిచ్చే తల్లులకు రోజుకు 1300 మైక్రోగ్రాముల మోతాదులో కాపర్ కావల్సి ఉంటుంది. ఆయా ఆహారాలను తీసుకోవడం ద్వారా రాగి మనకు తగినంతగా లభించేలా చూసుకోవచ్చు. అయితే రాగి మన శరీరంలో ఏం చేస్తుంది, ఇది మనకు ఎందుకు అవసరం అవుతుంది.. అనే విషయాలు చాలా మందికి తెలియవు. వీటిని వైద్యులు వివరిస్తున్నారు.రాగి వల్ల కలిగే లాభాలు..మన శరీరానికి కావల్సిన అనేక మినరల్స్‌లో రాగి ఒకటి.ఇది అనేక జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడేందుకు దోహదం చేస్తుంది. పలు వ్యాధులు రాకుండా చూస్తుంది. రాగి వల్ల మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. రాగి ఉండే ఆహారాలను తింటుంటే మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. పిల్లలు అయితే చదువుల్లో రాణిస్తారు. తెలివితేటలు పెరుగుతాయి. రాగి ఉండే ఆహారాలను తింటుంటే పెద్దలు మతిమరుపు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా వృద్ధులకు అల్జీమర్స్ రాకుండా ఉంటుంది. అలాగే రాగి వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. నీరసం, అలసట తగ్గిపోతాయి. బద్దకం ఉండదు.క్యాన్సర్లు రాకుండా..
రాగి వల్ల శరీర రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. అలాగే రోగాలు, ఇన్ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. ముఖ్యంగా జ్వరం నుంచి త్వరగా కోలు కుంటారు. అలాగే చర్మ సమస్యలు, ఇన్ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. రాగి వల్ల శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ తొలగించబడతాయి. దీని వల్ల క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చు. అలాగే చర్మం సంరక్షించబడుతుంది. ముఖంపై ఉండే ముడతలు, మచ్చలు, మొటిమలు తగ్గిపోతాయి. గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి. కనుక రాగి ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాల్సి ఉంటుంది.

# రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోతున్నాయా..? అలా ఎందుకు జరుగుతుంది.. తగ్గించాలంటే ఏం చేయాలి..?

వ్యాయామం లేదా శారీరక శ్రమ చేసినప్పుడు, ఆటలు ఆడే సమయంలో, ఇంకా ఇతర సందర్భాల్లో కొందరికి అప్పుడప్పుడు కాలి పిక్కలు పట్టుకుపోతుంటాయి. కండరాల్లో అనూహ్యంగా వచ్చే కదలికల వల్ల ఇలా జరుగుతుంది. అయితే కాసేపటికి సమస్య తగ్గుతుంది. కానీ కొందరికి నిద్రలో ఇలా జరుగుతుంది. ఈ సమస్య అంత సులభంగా తగ్గేది కాదు. ఇలా కొందరికి రోజూ జరుగుతుంది. దీంతో బాధతో విలవిలలాడిపోతారు. అయితే ఇలా రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోవడాన్ని వైద్య పరిభాషలో %చీశీష్ఱబతీఅఖశ్రీ వావస్త్ర జతీఖఎజూం% అంటారు. ఇలా రాత్రి పూట జరగడం వల్ల చాలా మందికి నిద్రకు ఆటంకం కలుగుతుంది. కాసేపు నొప్పి తీవ్రంగా ఉండి మళ్లీ దానంతట అదే తగ్గిపోతుంది. అయితే కొందరికి కాలి పిక్కలు మాత్రమే కాకుండా పాదాలు, తొడల్లోనూ ఇలా జరుగుతుంది. ఇక ఈ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి.యుక్త వయస్సులో ఉన్నవారిలోనూ..కాలి పిక్కలు పట్టుకుపోయినప్పుడు సాధారణంగా ఆ ప్రదేశంలో ఉండే కండరాలు ముడుచుకుపోతాయి. దీంతో కాసేపు నొప్పి తీవ్రంగా ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడగానే నొప్పి తగ్గుతుంది. అలాగే ఈ నొప్పి వచ్చినప్పుడు కొన్ని సార్లు పాదాలు లేదా కాళ్లు, వేళ్లు వంకర తిరిగినట్లు అవుతాయి. దీంతో తీవ్ర భయాందోళనలకు గురవుతారు. కొందరికి కేవలం కాలి వేళ్లకు మాత్రమే ఇలా జరుగుతుంది. కండరాలు పట్టేసినప్పుడు సహజంగానే నొప్పి సుమారుగా 5 నుంచి 10 నిమిషాల వరకు ఉంటుంది. తరువాత దానంతట అదే తగ్గుతుంది. కానీ కొందరికి ఈ సమస్య రోజూ రాత్రి ఉత్పన్నం అవుతూనే ఉంటుంది. అలాగే కొందరికి పగటి పూట కూడా ఇలా జరుగుతుంది. అయితే ఈ సమస్య ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారిలోనే ఎక్కువగా వచ్చేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులో ఉన్నవారు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు.కారణాలు ఇవే..ఫెరిఫెరల్ న్యూరోపతి, పార్కిన్సన్స్, లివర్ వ్యాధులు, కిడ్నీ జబ్బులు, రక్త నాళాల్లో క్లాట్స్ ఏర్పడడం, వెరికోస్ వీన్స్ ఉన్నవారికి సాధారణంగా ఈ సమస్య వస్తుంది. వారికి తరచూ కండరాలు పట్టేస్తుంటాయి. ముఖ్యంగా రాత్రి పూట ఇలా ఎక్కువగా జరుగుతుంది. రాత్రి పూట కాలి పిక్కలు ఎక్కువగా పట్టుకుపోతుంటాయి. రక్త నాళాల్లో రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం, కండరాలు కుచించుకుపోవడం వల్ల ఇలా జరుగుతుంది. అయితే ఆయా వ్యాధులు ఉన్నవారితోపాటు థైరాయిడ్ సమస్య ఉన్నవారిలో, మెగ్నీషియం లోపం ఉన్నవారిలోనూ ఇలాగే జరుగుతుంది. కనుక ఎవరికైనా ఇలా జరుగుతుంటే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవడం మంచిది. వారు మీకున్న సమస్యను బట్టి వ్యాధిని నిర్ధారిస్తారు. కాలి పిక్కలు ఎందుకు పట్టుకుపోతున్నాయో కారణం అన్వేషిస్తారు. దీంతో అందుకు అనుగుణంగా చికిత్సను అందిస్తారు.ఏం చేయాలి..?అయితే ఆయా వ్యాధులు ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు చికిత్స తీసుకుంటే ఈ సమస్య తగ్గుతుంది. కానీ మెగ్నీషియం లోపం ఉన్నవారు మాత్రం ఆ పోషక పదార్థం ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. పెరుగు, అరటి పండ్లు, తర్బూజా, క్యారెట్లు, నారింజ పండ్లు, పాలు, చేపలు, పాలకూర, టమాటాలు, చిలగడ దుంపలు, బాదంపప్పు, పచ్చికొబ్బరి, అవకాడోలు, జీడిపప్పు, చింతపండు వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల మెగ్నీషియం లభిస్తుంది.

# మొదటి సినిమాతోనే నాగార్జునతో పోటీ పడిన కామెడీ హీరో



సినిమా పరిశ్రమలో బాక్సాఫీస్ పోటీ కొత్తేమీ కాదు. ఒకే రోజు రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు విడుదల కావడం సాధారణంగా జరుగుతూనే ఉంటుంది. అయితే, అగ్ర స్థానంలో ఉన్న ఒక కథానా యకుడి సినిమాతో పాటు, సినీ ప్రపంచానికి కొత్తగా పరిచయమవుతున్న ఒక యువ హీరో చిత్రం పోటీ పడటం మాత్రం అరుదైన విషయం. ఈ పోరు కేవలం వసూళ్ల గురించే కాదు, ఒకవైపు అగ్ర నటుడిపై అభిమా నుల అపారమైన నమ్మకానికి, మరొకవైపు కొత్త నటుడి భవిష్యత్తును నిర్ణయించే తొలి పరీక్షకు నిదర్శనం.అగ్ర హీరో సినిమా భారీ అంచనాలతో వస్తే, కొత్త సినిమా కనీస అంచనాలు లేకుండానే సత్తా చాటడానికి ప్రయత్నిస్తుంది. ఇలాంటి క్లాష్‌లు ఎప్పుడూ ఊహించని ఫలితాలను, సరికొత్త బాక్సాఫీస్ చరిత్రను సృష్టిస్తూ సినిమా ప్రేమికులకు ఉత్కంఠను రేకెత్తిస్తాయి. 2002లో, అక్కినేని నాగార్జున వంటి అగ్ర కథానాయకుడి 'సంతోషం' చిత్రంతో, అల్లరి నరేష్ వంటి కొత్త నటుడి 'అల్లరి' సినిమా పోటీ పడింది. బాక్సాఫీస్ అంచనాలు, విశ్లేషణలకు భిన్నంగా, ఈ రెండు చిత్రాలు సాధించిన విజయాలు సినీ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచాయి.నాగార్జున అప్పటికే 'మన్మథుడు' వంటి భారీ విజయం తర్వాత వస్తున్నారు. 'సంతోషం' చిత్రం కుటుంబ ప్రేక్షకులను ఆకర్షించే విధంగా, ప్రేమ, కుటుంబ కథాంశంతో వచ్చింది. నాగార్జున ఇమేజ్, మంచి సంగీతం ఉండటంతో అంచనాలు చాలా భారీగా ఉన్నాయి. ఈ చిత్రం అంచనాలకు తగ్గట్టుగానే మంచి విజయాన్ని సాధించింది. అల్లరి నరేష్ సినీ పరిశ్రమకు పరిచయమైన తొలి సినిమా 'అల్లరి'. అప్పటికి ఆయనకు స్టార్ హోదా లేదు, పెద్దగా మార్కెట్ కూడా లేదు. దీంతో అంచనాలు దాదాపు శూన్యం. కొత్త దర్శకుడు, తక్కువ బడ్జెట్‌లో రూపొందించిన ఈ చిత్రానికి పెద్దగా ప్రచారం కూడా జరగలేదు.'అల్లరి' సినిమా హాస్యం, యువతను ఆకట్టుకునే కథాంశంతో ప్రేక్షకులను అలరించింది. నరేష్ నటనలోని కొత్తదనం, హాస్యాన్ని పండించిన తీరు యువతకు బాగా నచ్చింది. మొదటి రోజు వసూళ్లు తక్కువగా ఉన్నా, మౌత్ టాక్ ద్వారా ఈ సినిమా ఊహించని విజయాన్ని సాధించింది. బాక్సాఫీస్ వద్ద రెండు చిత్రాలూ లాభాలను తెచ్చిపెట్టాయి. నాగార్జున 'సంతోషం' తన మార్కెట్‌ను నిలబెట్టుకోగా, 'అల్లరి' చిత్రం అల్లరి నరేష్‌ను పరిశ్రమకు పరిచయం చేసి, ఆయనకు 'అల్లరి' అనే ఇంటి పేరును ఇచ్చింది.ఒకే రోజు అగ్ర హీరో, కొత్త హీరో చిత్రాలు విడుదలైనప్పటికీ, రెండూ విజయం సాధించడం అనేది ఆ సంవత్సరం ఒక అరుదైన సంఘటనగా నిలిచింది. ఈ సంఘటన తెలుగు సినిమా పరిశ్రమలో కథ బలం, కొత్త ప్రతిభ పట్ల ప్రేక్షకులకు ఎంతటి ఆదరణ ఉందో, బాక్సాఫీస్ అంచనాలు ఎప్పుడూ నిజం కాకపోవచ్చో నిరూపించింది.

# స్టార్ హీరోల సినిమాల్లో నటించింది




సినివా ఇండస్ట్రీలో అందం అభినయం కనిపించకుండా మాయమైన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. సినిమాలకు దూరంగా ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్ ఇప్పటికే ప్రేక్షకుల మనసుల్లో స్థానం సంపాదించుకున్నారు. అందం, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ ఛాన్స్ లు రాక ఇండస్ట్రీకి దూరం అయ్యారు. అలాంటి వారు చాలా మంది ఉన్నారు. వారిలో ఈ ముద్దుగుమ్మ ఒకరు. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఆతర్వాత అంతగా గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. దాంతో అవకాశాలు తగ్గి క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా చిన్న చిన్న పాత్రలు చేసింది. అయినా కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఆతర్వాత కోలీవుడ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళ్ లో వరుసగా సినిమాలు చేసింది. కానీ లాభం లేకుండా పోయింది. అలాగే కన్నడ, మలయాళంలోనూ ట్రై చేసింది. అయినా సక్సెస్ అవ్వలేదు.ఓ దర్శకుడిని రహస్యంగా పెళ్లి చేసుకొని వార్తల్లోనూ నిలిచింది. ఇంతకూ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.? చాలా మంది ముద్దుగుమ్మలు ప్రస్తుతం ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. వారిలో పూనమ్ బజ్వా ఒకరు. నవదీప్ హీరోగా నటించిన మొదటి సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఆతర్వాత ప్రేమంటే ఇంతే అనే సినిమాలో నటించారు. ఆతర్వాత నాగార్జున హీరోగా నటించిన బాస్ సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించింది. అలాగే అల్లు అర్జున్ నటించిన పరుగు సినిమాలో హీరోయిన్ సిస్టర్ గా నటించింది. ఆతర్వాత తమిళ్ లోనూ సినిమాలు చేసింది.అలాగే కన్నడ, మలయాళ భాషల్లోనూ సినిమాలు చేసింది. తెలుగులో చివరిగా బాలకృష్ణ నటించిన ఎన్.టి.ఆర్. కథానాయకుడు సినిమాలో కనిపించింది. ఈ సినిమాలో గారపాటి లోకేశ్వరి పాత్రలో నటించింది. ప్రస్తుతం ఈ చిన్నది అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే ఎక్కువ సమయం గడుపుతుంది. తన గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే 'ఓం త్రీడి' సినిమాను తెరకెక్కించిన సునీల్ రెడ్డితో పూనమ్ కి రహస్యంగా పెళ్లి జరిగిందని వార్తలు వచ్చాయి. దీని పై క్లారిటీ లేదు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అమ్మడి హాట్ ఫోటోలు, వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఈ అందాల భామ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

# ఇదేందయ్యా ఇది బిగ్ బాస్‌లో ఊహించని ఎలిమినేషన్

బిగ్ బాస్ సీజన్ 9 చివరి దశకు వచ్చేసింది. ఎవరు టాప్ 5లో నిలుస్తారు. ఎవరు హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేస్తారు అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఇప్పటికే కళ్యాణ్ మొదటి ఫైనలిస్ట్ గా నిలిచాడు. బిగ్ బాస్ ఇచ్చిన టాస్క్ ల్లో అదరగొట్టి మొదటి ఫైనలిస్ట్ అయ్యాడు. అలాగే మిగిలిన వారు కూడా తమ శక్తి మేర ఆడి ప్రేక్షకులను మెప్పించారు. 13వ వారంలో ఎలిమినేషన్ లో ఊహించని కంటెస్టెంట్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుంది. మొదటి నుంచి హౌస్ లో స్ట్రాంగ్ గా ఉన్న ఓ కంటెస్టెంట్ హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుంది.ఆమె ఎవరో కాదు బిగ్ బాస్ హౌస్ లో మొదటి నుంచి తన ఆటతో ప్రేక్షకులను మెప్పించింది ఆమె ఎవరో కాదు రీతూ చౌదరి. ఇప్పుడు ఈ అమ్మడు హౌస్ నుంచి ఎలిమినేట్ అవ్వనుందని తెలుస్తుంది. ఈ వారం నామినేషన్స్ లో ఆరుగురు హౌస్ మేట్స్ ఉన్నారు. ఈ ఆరుగురిలో సంజన లేదా సుమన్ శెట్టి ఎలిమినేట్ అయ్యే ఛాన్స్ ఉందని అందరూ అనుకున్నారు. కానీ ఊహించని విధంగా రీతూ ఈవారం హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుందిహౌస్ లో డీమన్ పవన్ తో రాసుకుపూసుకు తిరుగుతూ కావాల్సినంత కంటెంట్ ఇస్తుంది రీతూ చౌదరి. ఇక ఇప్పుడు ఆమె ఎలిమినేట్ అవ్వనుందని తెలుస్తుంది. నిజానికి ఓటింగ్ లో రీతూకి బాగానే ప్రేక్షకులు సపోర్ట్ చేశారు.. కానీ ఎక్కడో తేడా కొట్టి ఆమె ఎలిమినేట్ అవుతుందని తెలుస్తుంది. మొదటి నుంచి రీతూని బిగ్ బాస్ బాగానే సపోర్ట్ చేస్తూ వచ్చాడు. గేమ్ కంటే లవ్ ట్రాక్ ఎక్కువ నడుపుతున్నా కూడా ఆమెకు సపోర్ట్ చేశాడు బిగ్ బాస్. కానీ గత కొన్నిరోజుల నుంచి ఆమె గేమ్ కంటే గొడవలు ఎక్కువ పడుతుంది. చిన్నవాటికి కూడా ఏడవడం.. కాస్త ఓవర్ అనిపించింది.. దాంతో ఆమె హౌస్ నుంచి ఎలిమినేట్ అయ్యి బయటకు రానుందని తెలుస్తుంది.

# మరీ ఇంత మార్వా సినిమాల్లో క్యూట్ గర్ల్



పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తు పట్టారా. ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.పై ఫోటోలోని అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.? ఆమె ఓ క్రేజీ హీరోయిన్. తొలి సినిమాతోనే టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. అదొక కల్ట్ క్లాసిక్. అందులో కళ్లతోనే ఎక్స్‌ప్రెషన్లు ఇవ్వడమే కాదు.. అందం, అమాయకత్వం కలబోసి కుర్రకారును మాయ చేసింది.ఆమె మరెవరో కాదు అర్జున్ రెడ్డి బ్యూటీ షాలిని పాండే. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అని చెప్పొచ్చు. హీరోగా విజయ్ దేవరకొండతో పాటు షాలిని పాండేకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. అయితే ఆమె ఆ తర్వాత అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది.ఆమె మరెవరో కాదు అర్జున్ రెడ్డి బ్యూటీ షాలిని పాండే. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం అర్జున్ రెడ్డి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ అని చెప్పొచ్చు. హీరోగా విజయ్ దేవరకొండతో పాటు షాలిని పాండేకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. అయితే ఆమె ఆ తర్వాత అదే క్రేజ్ కొనసాగించలేకపోయింది.అర్జున్ రెడ్డి సినిమా తర్వాత కీర్తి సురేష్ ప్రధానపాత్రలో తెరకెక్కిన మహానటి చిత్రంలో కీలకపాత్ర పోషించింది షాలిని పాండే. ఆ తర్వాత 118, 100 పర్సెంట్ కాదల్, నిశబ్దం, జయేష్‌భాయ్ జోర్దార్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశించినంతగా క్రేజ్ రాలేదు.అర్జున్ రెడ్డి సినిమా తర్వాత కీర్తి సురేష్ ప్రధానపాత్రలో తెరకెక్కిన మహానటి చిత్రంలో కీలకపాత్ర పోషించింది షాలిని పాండే. ఆ తర్వాత 118, 100 పర్సెంట్ కాదల్, నిశబ్దం, జయేష్‌భాయ్ జోర్దార్ లాంటి చిత్రాల్లో నటించింది. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశించినంతగా క్రేజ్ రాలేదు.ఇటీవల అమీర్ ఖాన్ తనయుడితో మహారాజ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి హిట్ సాధించింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా అద్భుత రెస్పాన్స్ సాధించింది. ఇక ఈ చిత్రంలో షాలినీ పాండే నటనకు గానూ మంచి మార్కులు పడ్డాయి.ఇటీవల అమీర్ ఖాన్ తనయుడితో మహారాజ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి.. మంచి హిట్ సాధించింది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా అద్భుత రెస్పాన్స్ సాధించింది. ఇక ఈ చిత్రంలో షాలినీ పాండే నటనకు గానూ మంచి మార్కులు పడ్డాయి.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. గ్లామరస్‌గా, బికినీలో పోజులిచ్చిన ఈ బ్యూటీ.. కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. మరి మీరు ఓ లుక్కేయండి.తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. గ్లామరస్‌గా, బికినీలో పోజులిచ్చిన ఈ బ్యూటీ.. కుర్రకారుకు నిద్రలేకుండా చేస్తోంది. మరి మీరు ఓ లుక్కేయండి.

# బొమ్మ దద్దరిల్లిపోవాల్సిందే అయ్యగారి కోసం రంగంలోకి పాన్ ఇండియా డైరెక్టర్



అక్కినేని కుర్ర హీరో, అచ్చం హాలీవుడ్ హీరోల ఉండే హ్యాండ్సమ్ హీరో.. అయినా కూడా అఖిల్‌కు ఇప్పటి వరకు ఒక్క సాలిడ్ హిట్ పడలేదు. చేసిన సినిమాలన్నీ వరుస డిజాస్టర్స్ గా నిలిచాయి. వాటిలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ పర్లేదు అనిపించినా మిగతా సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద పరాజాయాన్ని మూటగట్టుకున్నాయి. ఇక ఎన్నో అంచనాల నడుమ వచ్చిన ఏజెంట్ కూడా దారుణంగా డిజాస్టర్ కావడం అఖిల్ అభిమానులను నిరాశకు గురి చేసింది. మొదటి సినిమా మొదలుకొని ఒక్కటంటే ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర సూపర్ హిట్ అందుకోలేదు. అఖిల్ తో చేసిన దర్శకులు కూడా ఆషామాషీ వ్యక్తులు కాదు. టాలీవుడ్ లో పేరున్న దర్శకులతో అఖిల్ సినిమాలు చేశాడు. కానీ హిట్ మాత్రం మనోడికి అందని ద్రాక్షలా మారింది.చివరిగా స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి డైరెక్షన్ లో భారీ అంచనాల మధ్య విడుదలైన ఏజెంట్ సినిమా దారుణంగా డిజాస్టర్ అయ్యింది. దీంతో అఖిల్ తర్వాతి ప్రాజెక్ట్ ఏంటన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈసారైనా అఖిల్ హిట్ కొడతాడా.? అన్న క్యూరియాసిటీ పెరిగింది. అందుకే కాస్త గ్యాప్ తీసుకున్నా పర్లేదు కానీ సాలిడ్ హిట్‌తో ఇండస్ట్రీని షేక్ చేయాలని అఖిల్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పుడు ఓ సినిమా లైనప్ చేశాడని తెలుస్తుంది. లెనిన్ అనే సినిమాను పట్టాలెక్కించాడు.రురల్ బ్యాక్డ్రాప్ లవ్ స్టోరీతో ఈ సినిమా తెరకెక్కించనున్నారు. కానీ ఈ సినిమాకు హీరోయిన్ కష్టాలు మొదలయ్యాయి. మొదటగా శ్రీలీలను హీరోయిన్ గా ఫిక్స్ చేశారు. పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. కానీ ఆతర్వాత ఆమె సినిమా నుంచి తప్పుకుంది. ఇప్పుడు మరో భామ నటిస్తుందని తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరో స్టార్ డైరెక్టర్ తో అఖిల్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. ఆ దర్శకుడు ఎవరో కాదు పాన్ ఇండియా డైరెక్టర్ ప్రశాంత్ నీల్. కేజీఎఫ్ సినిమాతో పాపులర్ అయిన ప్రశాంత్ నీల్ సలార్ సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే అఖిల్ తో సినిమా చేయడానికి ప్రశాంత్ నీల్ రెడీగా ఉన్నాడని

# సుడిగాలి సుధీర్ ఫాలో అవుతున్న ఒకే ఒక్క హీరో



సుడిగాలి సుధీర్.. జబర్దస్త్ ద్వారా కమెడియన్ గా ప్రేక్షకులను మనస్సులో స్థానం సంపాదించుకున్నాడు. జబర్దస్త్ కంటే ముందు మ్యాజిక్ షోస్ ద్వారా పాపులర్ అయిన సుధీర్ ఆతర్వాత జబర్దస్త్ లోకి అడుగుపెట్టాడు. ఆతర్వాత మెల్లగా టీమ్ లీడర్ అయ్యింది తన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. అలాగే సినిమాల్లోనూ ఛాన్స్ లు అందుకున్నాడు. పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన సుధీర్ ఆతర్వాత హీరోగా మారాడు. సుదీర్ హీరోగా వేర్ ఈజ్ విద్యా బాలన్ , నేనోరకం, సాఫ్ట్‌వేర్ సుధీర్, 3 మంకీస్, జ, కోతల రాయుడు, వాంటెడ్ పండుగాడ్, కాలింగ్ సహస్త్ర వంటి సినిమాల్లో నటించాడు. ఇక ఇప్పుడు గోట్ అనే సినిమాతో పేక్షకుల ముందుకు రానున్నాడు. చిత్రాన్ని జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్‌లో మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకున్నాయి. చాలా రోజులుగా సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మధ్య ఓ వివాదంలోనూ ఇరుక్కున్నాడు సుధీర్. ఇదంతా పక్కన పెడితే సోషల్ మీడియాలో సుధీర్ కు మంచి క్రేజ్ ఉంది. స్టార్ హీరోలకు సామానంగా సుధీర్ కు ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది.ఇక సుధీర్ కూడా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటాడు. తన సినిమాలతో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటూ ఉంటాడు. ఇదిలా ఉంటే ఇన్ స్టా గ్రామ్ లో సుధీర్ ను చాలా మంది ఫాలో అవుతున్నారు. 1.4 మిలియన్ ఫాలోవర్స్ ఉన్నారు. అయితే సుదీర్ మాత్రం ఒకే ఒక్కరిని ఫాలో అవుతున్నాడు. అది ఎవరినో తెలుసా.. సుధీర్ ఇన్ స్టాలో మెగాస్టార్ చిరంజీవిని ఒక్కరిని మాత్రమే ఫాలో అవుతున్నాడు. సుధీర్ కు చిరంజీవి అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు.